# ప్రజాపోరాటాలతోనే జనాదరణ

- 2025 సభ్యత్వ లక్ష్యాన్ని పరిపూర్తి చేయాలి
- పోడు భూముల పట్టాలకోసం మరో ఉద్యమం చేపడదాం
- పాల్వంచ ప్రాంత సమగ్రాభివృద్ధిపై ఎమ్మెల్యే కూనంనేని ప్రత్యేక శ్రద్ధ
- గ్రామ గ్రామాన సిపిఐ వందేళ్ల ఉత్సవాలు జరుపుకుందాం
- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా




2లో

సూర్య 18వ వసంతంలోకి...
www.suryaa.com




బుధవారం 13, నవంబర్ 2024 8 పేజీలు

## ప్రజలను బురిడీ కొట్టిస్తున్న

# నకిలీ పూజారి

- అప్పట్లో ఆటోవాలా ...ఇప్పుడు దేవుడి వాల
- అ ఆ లు రాని పూజారులు అక్షర జ్ఞానం ఉన్న వారిని బోల్తా...
- నకిలీల బుట్టలో పడుతున్న అమాయక ప్రజలు....

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ : గత కొన్ని రోజులుగా పత్రిక,చానళ్ళలో వస్తున్న కథనాలతో నకిలీ పూజారి ఎవరా అని ప్రజలు ఆలోచించగా, నకిలీ పూజారీ వ్యవహారంపై ఆరా తీయటం మొదలుపెట్టారు పోలీసులు కొందరు పాఠకులు ఆత్రుతగా మండల సరిహద్దు గ్రామాలలోని వారి బందువులకు, స్నేహితులకు ఫోన్లు చేసి మరి అడిగినట్లు తెలుస్తుంది. వార్తా పత్రికలో కథనంతో నకిలీ పూజారి తన గుట్టు ఎక్కడ రట్టవుతుందోనని దిన దిన గండం నూరేళ్ళ ఆయుష్సుగా, క్షణమొక యుగంగా గడుపుతున్నటు తెలసుంది. అంతేకాకుండా నేనోక్కిడినే కాదు మండలంలో ఇంకా చాలామంది పూజారులు ఉన్నారని వారందరు ఇదే చేస్తున్నారని, ఒకరిద్దరి పేర్లను సైతం ప్రస్తావించటం విశేషం.నకిలీ పూజారీ కథనంపై పోలీసులు ఆరా తీస్తున్నారు.ఏ ఊరు, పేరు, ఎంతకాలం నుండి ఈ విధంగా చేస్తున్నాడు. గతంలో ఏ పని చేసేవాడు. ఎందుకు ఇలా పూజారీగా చలామణి అవుతున్నాడు అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు.





# అబ్బో కంపు ... కంపు ...

కమిషనర్ కు పట్టదు..కౌన్సిలర్ కు గిట్టదు

32 వ వార్డు ప్రజల అవస్థలు పట్టించుకునేవారేరి ?

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గా ఏర్పడిన తరువాత మున్సిపల్ వార్డులకు ధారాళంగా నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఆ నిధులలో ఆయా వార్డు ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరించి ప్రజల ఇబ్బందులను తొలగించాల్సిన మున్సిపల్ కమిషనర్ పట్టదు...సంబంధిత వార్డు కౌన్సిలర్ కు గిట్టనట్టుగానే ఉంది. దింతో వార్డుల్లో తిరగాలంటేనే ముక్కు మూసుకోవాల్సిందే. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 32వ వార్డులో ఉన్న చిన్న బజార్ ను పరిశీలిస్తే పెద్ద సమస్యలే ఎదురవుతున్నాయి. పారిశుద్యం లోపించి వార్డుల్లో చెత్త, చెదారం నిల్వలు అధికంగా పెరిగి కుళ్లిపోయి కంపు కొడుతున్నాయి. ప్రజలు వార్డుల్లో నడవాలంటేనే భరించరాని కంపుతో అనేక ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు.

2వ పేజీలో...

## ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలో

# సత్వర చర్యలు చేపట్టాలి

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)- ఎస్సీ, ఎస్టీ కేసుల పరిష్కారంలో అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని, నెల రోజుల్లో పరిష్కరించి వాటి నివేదిక అందజేయాలని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరం లో భూ, అట్రాసిటీ సమస్యలపై రెవెన్యూ, పోలీస్, సాంఘిక సంక్షేమ, ఇతర శాఖల అధికారులతో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్,జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏ పీవో రాహుల్, అటవీశాఖ అధికారి కృష్ణ గౌడ్, అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావుతో కలసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిధిలో నమోదైన అట్రాసిటీ కేసులు, వాటి పురోగతి వివరాలను డీఎస్పీలు రెహమాన్, సతీష్ , కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు.

4లో



## మద్దతు ధర చెల్లింపులో

# రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు

- మద్దతు ధరపై రైతులకు అవగాహన కల్పించాలి
- ప్రైవేటు వ్యాపారులకు నోటీసులు జారీ చేసి లైసెన్స్ రద్దు చేయాలి
- ఖమ్మం వ్యవసాయ మార్కెట్ యార్డును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, సూర్య బ్యూరో నవంబర్ 11: రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవని, పత్తి పంటకు మద్దతు ధర కంటే తక్కువ చెల్లించే చర్యలను సహించేది లేదని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ యార్డును ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా పత్తిని రైతుల వద్ద నుండి మద్దతు ధర కంటే తక్కువగా చెల్లించి కొనుగోలు చేసినట్లు తెలిసి సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి పంటకు లభిస్తున్న ధర మొదలగు వివరాలను కలెక్టర్ రైతుల నుంచి అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మార్కెట్ లో పత్తి పంట తేమ శాతం పరిశీలించకుండా కొనుగోలు చేయరాదని, ఇది నిబంధనలకు విరుద్ధమని తెలిపారు.

2లో

# ప్రజాపోరాటాలతోనే జనాదరణ

**పాల్వంచ,సూర్య (మేజర్మం న్యూస్)** –మండలంలో మరింతగా సీపీఐ నీ విస్తరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా అన్నారు. మంగళవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో సీపీఐ మండల కౌన్సిల్ సమవేశం గుండాల నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం కు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రజాపోరాటాలతోనే మండలంలో రోజు రోజుకు సీపీఐ కి జనాదరణ వస్తుందిని అన్నారు. డిసెంబర్ 26 నాటికి పార్టీ వందేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో గ్రామ గ్రామాన వందేళ్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహించి పార్టీ చరిత్రను, త్యాగాలను ప్రజలకు వివరించాలని, ప్రతి గ్రామం, బస్తీలో ఉత్సవాలు ఘనంగా జరిగేలా ప్రణాళిక రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు. 2025 సభ్యత్వ చేర్పింపు, పునరుద్ధరణ లక్ష్యాలను పూర్తిచేసి గ్రామ స్థాయి, మండల స్థాయి మహాసభలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని కోరారు. పాల్వంచ ప్రాంత సమగ్ర అభివృద్ధిపై సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రత్యేక ద్రుష్టి సారించారని, ఇప్పటికే వివిధ పథకాలతో రోడ్లు, డ్రైన్లు, నీటి పథకాలు శరవేగంగా పనులు పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన పనులు త్వరలో ప్రారంభం అవుతాయన్నారు. ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని




తెలిపారు. పోడు భూముల సమస్యను పరిష్కరించకుంటే కోసం మరో ఉద్యమం చేపడతామని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీను, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, వీ పద్మజ, ఏఐటీయూసీ మండల అధ్యక్షకార్యదర్శులు అన్నరపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, మన్నెం వెంకన్న, కొత్త సురేష్, వేములపల్లి శ్రీను, జకరయ్య, కొంగర అప్పారావు, జక్కుల లింగేశ్వర్, ఎల్లంకి శివరావు, మాజీ ఎంపీటీసీ ఉంద్రతి శ్రీను, గురుమూర్తి, ఖాసీం, గురవయ్య, వెంకట ముత్యం, మాజీ సర్పంచులు భూక్య విజయ్, మాలోత్ హరి, సపవట్ వెంకటరమణ, జర్పుల మోహన్, బాదావత్ శ్రీను, శెట్టి ప్రసాద్, అమృత రావు, వజ్జా వాసు, మేరమ్మ, రంజిత్, సిహెచ్ శ్రీను, ఎర్రగడ్డ ప్రభాకర్, కృష్ణ, రమేష్, లచ్చిరాం, బాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను బురిడీ కొట్టిస్తున్న నకిలీ పూజారి

మొదటి పేజీ తరువాయి

ఇకపోతే మండల పరిధిలోని తుమ్మూరు గ్రామానికి చెందిన ఓ దినసరి కూలి నుండి తన జీవితాన్ని ప్రారంభించి, ఆటో డ్రైవర్ గా మారి, నేడు పూజారిగా అదేనండి నకిలీ పూజారీగా కొనసాగుతూ బాగానే ఆర్జించాడు గ్రామంలో ప్రతి దైవ కార్యక్రమానికి బారీగానే చందాలు ఇస్తాడనే పేరుంది ఈ నకిలీ పూజారికి. చందాలు తీసుకునే స్థాయి నుండి చందాలు ఇచ్చే స్థాయికి వచ్చాడంటే ఈ పూజారి సంపాధన ఎలా ఉందో ఇట్టే అర్థంచేసుకోవచ్చు.

### అ ఆ లు రాని పూజారులు అక్షర జ్ఞానం ఉన్న వారిని బోల్తా కొట్టిస్తున్నారు..

అమాయక ప్రజలను మంత్ర, తంత్రాలు(తెలియని) నకిలీ పూజారులు ఇట్టే బుట్టలో వేసుకుంటున్నారు. ఈ కోవలోకే వస్తాడు ఈ నకిలీ. తన వద్దకు వచ్చే ప్రతి ఒక్కరికి తనకు వచ్చే 10 పదాలను పలుకుతూ చేతబడి, నరదిష్టి, ఇంట్లో ఆర్థిక పరిస్థితి, భార్యభర్తల మద్యగోడవలు తదితర సమస్యలున్నాయని చెప్తాడు. అవి తీరాలంటే తన వద్దకు రావాలని పొద్దులు పెడతానని అప్పుడే మీ నమస్య పరిష్కారమవుతుందంటాడు. అక్షరం ముక్కరాని ఆయన తన ముందున్న వారిని పక్కాగా బురిడి కొట్టిస్తాడు. ఈ కోవలోకే వస్తుంది ఈ సంఘటన ఓ కుటుంబం తమ కుమారుడిని తీసుకుని పోతురాజు వద్దకు వచ్చింది. తమ కుమారుడు స్నేహితులతో కలిసి పక్కదారి పట్టాడని అయన మనస్సు మార్చాలని ఏదైనా పరిష్కారం ఉంటే చెప్పాలని కోరారు. పక్కన ఉన్న యువకుడిని చూసిన నకిలీ పూజారి సరాదాగా వెకిలి నవ్వు నవ్వి, నిమ్మకాయ చేతిలో పెట్టి, కౌన్సిలింగ్ ఇచ్చి మరలా రెండో పద్దు రావాలని చెప్పి పంపాడు. ఈ మాత్రం దానికి ఇక్కడి వరకు రావాలా, అంత చార్జీలు పెట్టుకుని అని ఆ యువకుడు తల్లిదండ్రులను ప్రశ్నించటంతో భార్య,భర్త ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు. అదేవిధంగా పెళ్లై సంవత్సరాలు గడుస్తున్న ఓ వ్యక్తికి పిల్లలు లేకపోవటంతో నకిలీ వద్దకు వచ్చి సమస్యను అడగ్గా నీకు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. కదా అవునా, కాదా, ఆడ, మగ అని ప్రశ్నించటమే కాకుండా అమ్మ చెప్పింది నీకు ఇద్దరు ఆడపిల్లలని గట్టిగా చెప్పటంతో నదరు వ్యక్తి తెల్లముఖం వేసి అతనిని తీసుకువచ్చిన వ్యక్తి వైపు బేలగా చూడటమే కాకుండా ఇదే మాట నా భార్య ముందు అంటే విడాకులేనన్నాడు. పిల్లలు లేరని వస్తే నీకు ఇదివరకే ఇద్దరు పిల్లలు అంటారేంటి అని నకిలీ పూజారిని ప్రశ్నించగా సదరు వ్యక్తి వైపు చూసిన ఈ పూజారి కాని పూజారి ఓ నవ్వు నవ్వి తలదించుకున్నాడు. ఇలా ఈ నకిలీ మహిమలు నవాలక్ష ఉన్నాయి.

### నకిలీల బుట్టలో పడుతున్న అమాయకులు

నకిలీ పూజారుల మాటలకు ఆర్థికంగా నష్టపోతున్న వారే కాకుండా కుటుంబాలను కూడా చిద్రం చేసుకుంటున్నారు. నకిలీ పూజారి మాయలో పడి, కొందరైతే తమ సర్వస్వాన్ని ఈ నకిలీ పూజారులకు దారపోస్తున్నారు. ఇలా దారపోస్తున్నవారిలో పట్టణాల వారే అధికంగా ఉంటున్నట్లు సమాచారం. అయామక మహిళలను ఇట్టే గుర్తిస్తున్న పూజారులు వారిని వలలో వేసుకోవటానికి ప్రత్యేక పూజలు పేరుతో వారి ఇండ్ల వద్దకు వెళ్ళటం పదే,పదే వారితో మాట్లాడటం చేస్తూ వారి కుటుంబాల్లో చిచ్చు రేపుతున్నట్లు తెలుస్తుంది. ఇటువంటి నకిలీ పూజారుల గుట్టు రట్టు చేసి ప్రజల ఆర్థికంగా నష్టపోకుండా చూడటంతో పాటు మాన,ధన, ప్రాణాలను కాపాడాలని పోలీసులను కోరుతున్నారు ప్రజలు.

# మద్దతు ధర చెల్లింపులో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు







మొదటి పేజీ తరువాయి

పత్తి పంట తేమ శాతం పరిశీలించి 12 శాతం వరకు ఉంటే మద్దతు ధర చెల్లించాలని తెలిపారు. తేమ శాతం పరిశీలించకుండా రైతుల వద్ద నుంచి తక్కువ ధరకు పత్తి పంట కొనుగోలు చేయడం దారుణమని, దీనిని అరికట్టేందుకు మార్కెటింగ్ శాఖ అప్రమత్తంగా ఉండాలని, మద్దతు ధర కంటే తక్కువకు పంట కొనుగోలు చేసేందుకు వీలులేదని కలెక్టర్ స్పష్టం చేశారు. నిబంధనలను పరిశీలించకుండా రైతులను మోసం చేస్తూ కొనుగోలు చేయడాన్ని కలెక్టర్ తీవ్రంగా తప్పుపట్టారు. రైతులకు మద్దతు ధరపై అవగాహన కల్పించాలని, ఒక రెండు రోజులు ఆరబెట్టుకొని వస్తే మద్దతు ధర లభిస్తుందని తెలిపాలని, లేదా పంట ఇప్పుడే అమ్మాలంటే నిబంధనల ప్రకారం ధర చెల్లించాలని, ఇష్టానుసారం తేమ శాతం పరిశీలించకుండా కొనుగోలు చేయడానికి వీలు లేదని కలెక్టర్ వ్యాపారులను హెచ్చరించారు. మార్కెట్ యార్డులో ప్రైవేట్ వ్యాపారులు కొనుగోలు చేసే ప్రతి పంట ప్రక్రియను మార్కెటింగ్ అధికారులు నిరంతరం పరిశీలించాలని, రైతులకు మద్దతు ధర లభించేలా చూడాలని, తేమ శాతం దానికి అనుగుణంగా ఉండే ధర వివరాలను రైతులకు తెలియజేయాలని కలెక్టర్ మార్కెటింగ్ అధికారులకు ఆదేశించారు. రైతులను మోసం చేస్తూ తక్కువ ధరకు పంట కొనుగోలు చేసిన ప్రైవేట్ వ్యాపారులకు నోటీసులు జారీ చేయాలని, తేమ శాతం ప్రకారం రైతులకు ధర చెల్లించని పక్షంలో లైసెన్స్ రద్దు చేయాలని కలెక్టర్ మార్కెటింగ్ అధికారిని ఆదేశించారు. మార్కెట్ యార్డులో అవసరమైతే అదనంగా పది మంది సిబ్బందిని తేమ శాతం పరిశీలనకు విధులలో చేర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీలో జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీం, మార్కెట్ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# అబ్బో కంపు ...కంపు ...



మొదటి పేజీ తరువాయి

వార్డులో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి పరిష్కరించాల్సిన ఆ వార్డు ప్రజా ప్రతినిధి పట్టనట్టుగా వ్యవహరిస్తుండటంతో 32 వార్డులో పారిశ్యుద్దాం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే మాదిరిగా ఉన్నది. భరించరాని కంపుతో ప్రజలు బాధపడుతూ వ్యాధులు వ్యాపిస్తాయని ప్రజలు భయపడుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్, ఆ వార్డు కౌన్సిలర్ దృష్టి సారించి 32వ వార్డులో పారిశ్యుద్యాన్ని మెరుగు పరచి ప్రజల ఇబ్బందులను తొలగించాలని వేడుకుంటున్నారు.

# పగిడేరులో దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**మణుగూరు సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని పగిడేరు గ్రామంలో డీసీఎంఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని రైతులు దళారులను నమ్మకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. క్వింటాలుకు ఏ గ్రేడ్ ధాన్యం రూ. 2320, సాధారణ ధాన్యం రూ. 2300 రేటును నిర్ణయించిందన్నారు రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని నాణ్యతగా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని అన్నారు రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని సక్రమంగా కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొలుగోలు కొరకు రూ 30 వేల కోట్ల నిధులు మంజూరు చేసిందని ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా చూడాలన్నారు సన్నధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం రూ 500 లు బోనస్ ప్రకటించిందని, ఈ బోనస్ డబ్బులు 10,15 రోజుల తేడాతో జమ అవుతాయి అని రైతులు ఎవరు అధైర్య పడవద్దు అని ఎప్పటికప్పుడు కొనుగోలు చేసిన ధాన్యానికి ఓపీఎంఎస్ చేసి డబ్బులు వచ్చే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాస్, ఏడిఏ తాతారావు,మణుగూరు ఎమ్మార్వో రాఘవరెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసరావు , మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదంలో మరణించిన తరుణ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### రూ 25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని టియుసిఐ డిమాండ్



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** విద్యుత్ ప్రమాదంలో చనిపోయిన చింతల తండా గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ తరుణ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (టియుసిఐ)అనుబంధ నాయకులు కోరారు. ప్రభుత్వం వెంటనే తరుణ్ కుటుంబానికి రూ 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని తెలంగాణ ప్రగతిశీల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదులాపురం గోపాలరావు,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా మండల కార్యదర్శి బానోతు ధర్మలు డిమాండ్ చేసారు. మల్టీపర్పస్ వర్కర్లను అనేక పనులకు ఉపయోగించడం మూలంగా చెట్టుకొమ్మను నరుకుతూ ప్రమాదవశాత్తు తరుణ్ విద్యుత్ ప్రమాదానికి గురై చనిపోవడం జరిగిందని తెలిపారు. ప్రమాదంలో చనిపోయిన తరుణ్ కుటుంబానికి గ్రామపంచాయతీ వర్కర్స్ కి చెల్లిస్తున్న రూ 10లక్షల ఇన్సూరెన్స్ తో పాటు, రూ 25 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులకు పని భారం తగ్గించాలని కోరారు. చనిపోయిన గ్రామపంచాయతీ కార్మికుడు తరుణ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోకపోతే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా కోశాధికారి పెద్దబోయిన సతీష్, ఎం రాజశేఖర్, గ్రామపంచాయతీ కార్మికులు బానోతు ధనవంతురావ్, వీర్య, రాము,సేవ్య తదితరులు పాల్గొన్నారు.

# రానున్న కాలంలో టిడిపి పార్టీ బలమైన శక్తిగా అవతరిస్తుంది : ముద్రగడ వంశీ

**ఇల్లందులో ముమ్మరంగా సభ్యత్వాలను ప్రారంభించిన దేశం పార్టీ**



**ఇల్లందు టౌన్,సూర్య(మేజర్ న్యూస్)** – రానున్న కాలంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో బలమైన శక్తిగా అవతరిస్తుందని పేదవాడికి తెలుగుదేశంపార్టీ జెండా అండగా ఉంటుందని ఇల్లందు నియోజకవర్గ టిడిపి కోఆర్డినేటర్ మహబూబ్ జిల్లా పార్లమెంటు అడహాక్ కమిటీ సభ్యులు ముద్రగడ వంశి అన్నారు. మంగళవారం ఇల్లందు టిడిపి పార్టీ కార్యాలయంలో వంశీ ఆధ్వర్యంలో 2024-2026 సంవత్సరానికి సంబంధించి తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలను ప్రారంభించారు. ముందుగా పార్టీ సీనియర్ నాయకులు శ్యామ్ తీవారి, చెలిమల బాబు లకు సభ్యత్వం అందించారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం ప్రతి ఒకరు కష్టపడి పని చేయాలని రానున్న కాలంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో బలమైన శక్తిగా ఎదుగుతుందని, మళ్ళీ పార్టీ పూర్వ వైభవం దిశగా దూసుకుపోతుందన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి 5లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ వర్తిస్తుందని తెలిపారు. రేపటి నుండి ప్రతి గ్రామంలో సభ్యత్వం ప్రారంభమవుతుందని ముందుగా పార్టీ క్రియాశీలక సభ్యులను,పార్టీ కార్యకర్తలను అభిమానులను ముమ్మరంగా సభ్యత్వాలను నమోదు చేయించాలన్నారు. ఒక్కొక్క మండలంలోని గ్రామపంచాయతీల వారిగా సభ్యత్వాల నమోదును వేగవంతం చేయాలని ఆయన పార్టీ కార్యకర్తలకు, క్రియాశీల సభ్యులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు,తెలుగుదేశం పార్టీ నాయకులు శ్యామ్ తీవారి, చెలిమల బాబు,అయ్యోరి నాగరాజు, జె.కె జానీ, కొత్తూరు రాంబాబు టీఎన్ఎస్ఎఫ్ నాయకులు మాటేలా రత్నాకర్, దాసరి గోపాలకృష్ణ, దేవరకొండ నవీన్,వాసం వినీత్,కామ ప్రణయ్,సన్నీ పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ నాయకుడు పర్వతనేని ప్రసాద్ పుట్టినరోజు వేడుకలు





**దైవ సన్నిధిలో ప్రత్యేకపూజలు..**

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )**– కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడు పర్వతనేని ప్రసాద్ పుట్టినరోజు వేడుకలు మండలంలో మంగళవారం ఆయన అభిమానులు, ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భారీ కేకు లను కట్ చేసి పర్వతనేని కి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండలంలో ఉన్న పలు దేవాలయాలలో ప్రసాద్ కుటుంబ శ్రేయస్సు కోసం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ మనసున్న మహా నాయకుడు పర్వతనేని పుట్టినరోజు పండుగల భావిస్తున్నామన్నారు. పేదల పక్షాన నిలబడే గొప్ప నాయకుడు పర్వతనేని ప్రసాద్ అన్నారు. ఈ దిశలోనే కుల మతాలకతీతంగా బడుగు బలహీనవర్గాలకు ఆపద్బాంధవుడిలా ఎటువంటి సమస్యకైనా పరిష్కారానికి కృషి చేసే మహోన్నతమైన మనస్తత్వం కలిగిన మహనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సాయిల నరసింహారావు, రొయ్యల కుమార్,రఫీ, తదితరులు పాల్గొన్నారు.

# సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని చంద్రుగొండలో ఏర్పాటు చేయండి

**రెవెన్యూ కార్యాలయం ఎదురుగా టిడిపి నిరసన**



**చంద్రుగొండ, సూర్య (మేజర్ మేజర్)**– మండల కేంద్రంలో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని టిడిపి పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రెవిన్యూ కార్యాలయం ఎదురుగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు వారాధి సత్యనారాయణ మాట్లాడుతూ చంద్రుగొండ మండల కేంద్రంలో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయుటకు అనువైన వ్యవసాయ మార్కెట్ యార్డు 10 ఎకరాల్లో ఉందన్నారు. అలాగే ఐదు గోదాములు కూడా అందుబాటులో ఉన్నాయని, అయినా వ్యవసాయ శాఖ అధికారులు, ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఇక్కడ సీసీఐ కొనుగోలు కేంద్రం రావడం లేదన్నారు. సుమారు మూడు మండలాలకు చంద్రుగొండ కేంద్ర బిందువుగా ఉందని ఇక్కడ అధిక శాతం రైతులు పత్తి పంటలు సాగు చేస్తున్నారన్నారు. రైతులు పండించిన పత్తి పంటను అమ్ముకోవడానికి నాన్న ఇబ్బందులకు గురవుతున్నారని, అలాగే రైతుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని దళారులు ఇష్టానుసారంగా పత్తి కొనుగోలు చేస్తున్నారు. దీంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అధికారులు స్పందించి చంద్రుగొండలో వెంటనే సిసిఐ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ బి సంధ్యారాణికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చాపలమడుగు వెంకటేశ్వర్లు, అధికార ప్రతినిధి సున్నం శోభన్, హమాలి యూనియన్ ప్రెసిడెంట్ విప్పర్ల వెంకటేశ్వర్లు, సుందరయ్య, గౌరవ అధ్యక్షులు సోమయ్య, నాయకులు జి బాలు, వేణు, పద్దం వెంకటి, చాపలమడుగు శీను, పి దాసు, బి బద్రు, ఎస్కే బాబు, జహీర్ అలీ, రైతులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి





**రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తాం**

**పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు**

**పినపాక, సూర్య (మేజర్ న్యూస్)**– ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని,ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తుందని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు.మంగళవారం మండలంలోని భూపాలపట్నం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత రైతన్నలకు మద్దతు ధరను ప్రకటిస్తూ క్వింటాకు రూ 500ల బోనస్ ప్రకటించిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమన్నారు.గిట్టుబాటు ధర వచ్చేలా రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలన్నారు.ఏ గ్రేడ్ తేమశాతం వచ్చేలా చూసుకోవాలని సూచించారు. రైతులు దళారులను నమ్మకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలన్నారు. క్వింటాలుకు ఏ గ్రేడ్ ధాన్యం రూ. 2320, సాధారణ ధాన్యం రూ.2300 రేటును నిర్ణయించిందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం, జిల్లా ఎడిషన్ వ్యవసాయ అధికారి తాతారావు, తహసీల్దార్ నరేష్, ఎంపీడీఓ రామకృష్ణ, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఐకేపీ ఏపీవో జ్యోతి, సొసైటీ అధికారులు, ఐకేపీ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ అసోసియేషన్ సర్వీసెస్ జిల్లా ఛైర్మన్‌గా ధన్సింగ్ ఎన్నిక



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)**– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ పంచాయతీ రాజ్ సర్వీసెస్ అసోసియేషన్ చైర్మన్ గా ఇల్లందు ఎంపీడీవో ధన్సింగ్ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు.ఈ సందర్భంగా ఇల్లందు ఎంపీడీఓ ధన్ సింగ్ ని ఇల్లందు మండల్ పరిషత్ కార్యాలయం లో ఎంపీవో చిరంజీవి ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది మంగళవారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో పంచాయతీరాజ్ ఏఈ రాజు, సీనియర్ అసిస్టెంట్ జానీ పాషా, కార్యాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులుతదితరులు పాల్గొన్నారు.

# మూగజీవాలకు క్షేత్రస్థాయిలో మెరుగైన వైద్యం అందించాలి

**తెలంగాణ స్టేట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బగీష్ మిశ్రా**





**కొత్తగూడెం టౌన్,.సూర్య (మేజర్ న్యూస్)**– తెలంగాణ ప్రభుత్వం మూగజీవాల కోసం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 1962 పశు వైద్య సంచార వాహనాల సేవల ద్వారా మూగజీవాలకు క్షేత్రస్థాయిలో మరింత మెరుగైన వైద్యం అందించాలని 1962 తెలంగాణ స్టేట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బగీష్ మిశ్రా అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్, జిల్లా కోఆర్డినేటర్ ప్రణయ్ తో కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని కొత్తగూడెం,ఇల్లందు, అశ్వరావుపేట, భద్రాచలం, మణుగూరు 1962 వాహనాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పశువుల వైద్యానికి ఉపయోగించే అత్యవసర ఔషధాలు, పలు రికార్డులను, వైద్య పరికరాల పనితీరును పరిశీలించారు. పశువులకు అందిస్తున్న చికిత్సల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకుని సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో 1962 సిబ్బంది పాల్గొన్నారు.ద

# బెండలపాడు గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం

**గర్భకోశ వ్యాధిగ్రస్తి పశువులకు ప్రత్యేక చికిత్స**



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)**– మండల పరిధిలోని బెండలపాడు గ్రామంలో పశు వైద్యాధికారి డాక్టర్ వేమూరి సతీష్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలో ఉన్న గర్భకోశ వ్యాధిగ్రస్త పశువులకు ఆయన ప్రత్యేక చికిత్సలు అందజేశారు. అలాగే దూడలకు వ్యాధి నిరోధక టీకాలు వేసారు. ఈ సందర్భంగా ఆయన పశువులకు వ్యాపించే వ్యాధులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట పశు వైద్యాధికారి డాక్టర్ బుచ్చిబాబు, గోపాలమిత్ర సూపర్వైజర్ సాయి ప్రకాష్, గోపాల మిత్రులు, రాము, శ్రీనివాసరావు, వెంకట దాసు, నరేష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఈ నెల 14 నుండి గ్రంథాలయ వారోత్సవాలు

**పలు సాంస్కృతిక కార్యక్రమాలు**

**కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్)** – ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలను జిల్లా కేంద్ర గ్రంథాలయం ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు కార్యదర్శి వి అర్జున్ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు, పాఠకులకు వివిధ కార్యక్రమాలను నిర్వహించటం జరుగుతుందన్నారు. 14వ తేదీన ప్రారంభోత్సవ వేడుక చిన్నారులకు చాచా నెహ్రూ జయంతి సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, 15వ తేదీన భావంతో కూడిన పద్యాల పోటీ 16వ తేదీన వకృత్వపు పోటీ 17వ తేదీన పుస్తక ప్రదర్శన 18వ తారీఖున వ్యాసరచన 19వ తారీఖున మహిళా దినోత్సవ కార్యక్రమం సందర్భంగా మహిళలకు విభిన్న కార్యక్రమాలు, 20న ముగింపు కార్యక్రమం, బహుమతి ప్రధానోత్సవం ఉంటుందని చెప్పారు. పూర్తి వివరాల కోసం గ్రంథ పాలకురాలు జి.మణి మృదుల (9346382604 ,9642600978)ను సంప్రదించాలని సూచించారు.

# కరెంటు షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం





**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని తొమ్మిదవ మైలు తండాలో కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లుకాలి బూడిదైనా సంఘటన మంగళవారం జరిగింది. బాధితుల కథనం ప్రకారం అయ్యప్ప భక్తుడు అజ్మీరా గణేష్ తన ఇంట్లో దేవుడి పటం ముందు దీపం పెట్టి, అందరు బయటికి పనులకు ఉదయం వెళ్లగా, దీపం దేవుడి పటం సమీపంలో ఉన్న కరెంట్ తీగలు షార్ట్ సర్క్యూట్ కావడంతో గడ్డి కప్పు కి అంటుకుని పూర్తిగా కాలిపోయినట్లు తెలిపారు. ఇంట్లో ఆ సమయం లో ఎవరు లేరని సుమారు రూ 20వేల నగదు, గృహోపకరణాలు కాలిపోయినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఇల్లందు నియోజక వర్గం శాసనసభ్యులు కోరం. కనకయ్య సోదరుడు కాంగ్రెస్ జిల్లా నాయకులు పూనెం. సురేందర్, 9 వ మైలు తండ నివాసులు అజ్మీర గణేష్, అజ్మీర బాస్య రెండు కుటుంబాలు నివాసం ఉంటున్న పూరిగుడిసెలు కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా కాలి బూడిద కావడంతో, ఆ రెండు పేద కుటుంబాలకు రూ 15వేల నిత్య అవసర సరుకులు, వంట సామాన్లు తక్షణమే ఇప్పించి సహాయం చేసినట్లు తెలిపారు.మండల నాయకులు ఈది గణేష్, బోడ మంగీలాల్ నాయక్, రామారావు, సర్దార్, రవి తదితరులు పాల్గొన్నారు.

## పొట్టెమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే పాయం





**మణుగూరు సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని భగత్‌సింగ్‌నగర్ రామాలయం వీధికి చెందిన వాగు బోయిన పుల్లయ్య సతీమణి వాగు బోయిన పొట్టెమ్మ అకస్మాత్తుగా మృతి చెందారు.ఆమె పార్థివదేహానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పూలమాలవేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారం. ఈ కార్యక్రమంలో మణుగూరు టౌన్ ప్రెసిడెంట్ శివ సైదులు ,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,మహిళ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శిథిలవస్థలో ఉన్న సూపర్ బజార్ రూపు రేఖలు మార్చాలి

### షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలి

### ఐఎన్ టియూసి వైస్ ప్రెసిడెంట్ రజాక్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) -** కొత్తగూడెం ఏరియా పరిధిలోని రామవరంలో శిథిలవస్థలో ఉన్న సూపర్ బజార్ ను షాపింగ్ కాంప్లెక్స్,బ్యాంక్, పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయాలని కొత్తగూడెం ఏరియా ఐఎన్ టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ కోరారు. ఈ మేరకు మంగళవారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు ను కలిసి వినతి పత్రం అందజేసారు. అనంతరం రజాక్ మాట్లాడుతూ వికే -7 మైన్ ఓ.సి.పి త్వరగా ప్రారంభించాలని, అలాగే సత్తుపల్లి, రామవరం లో ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా రామవరం లో శిథిలావస్థలో ఉన్న సూపర్ బజార్ ను డిస్మెంటల్ చేసి షాపింగ్ కాంప్లెక్స్, బ్యాంకు,సూపర్ బజార్ ను నిర్మించ వలసిందిగా అలాగే పెట్రోల్ బంకును ఏర్పాటు చేయాలని కోరారు. రామవరం పరిసర ప్రాంతాలలో ఉంటున్న సింగరేణి ఉద్యోగుల కుటుంబాలకు, సింగరేణి సంస్థ మీద ఆధారపడి ఉన్న ఇతర కుటుంబాలు ఏ వస్తువు కావాలన్నా కొత్తగూడెం వెళ్లి కొనుక్కోవాల్సిన అవసరం వస్తున్నదని, వారు ఎన్నోసార్లు ఇబ్బంది పడడం జరుగుతుందన్నారు. రామవరంలో వ్యాపారం లేక వ్యాపారస్తులు ఇబ్బంది గురవుతున్నారని, కావున బ్యాంకు, షాపింగ్ కాంప్లెక్స్,సూపర్ బజార్ ఏర్పాటు చేయాలని జీఎం ను కోరినట్లు తెలిపారు.సమస్యలపై జీ.యం సానుకూలంగా స్పందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శిలు యం.డి. సత్తార్ పాషా,శనిగరపు కుమార్,సి హెచ్ సాగర్, బ్రాంచ్ కార్యదర్శి సకినాల సమ్మయ్య, నాయకులు గౌస్,రమాకాంత్, ఈశ్వర్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సైన్స్ ఫెయిర్ ఇన్స్పైర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### జిల్లా నలుమూలల నుంచి 500 ఎగ్జిబిట్స్..

### భోజనాలు వసతి సౌకర్యాలు ఏర్పాట్లు..

### జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకటేశ్వరచారి..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) -** మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాలలో ఈనెల 18 నుండి 20 వరకు జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ఇన్స్పైర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం వెంకటేశ్వర చారి అన్నారు. మంగళవారం ఆయన సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్ ప్రోగ్రాం జిల్లా కలెక్టర్ నితీష్ వి పటేల్ శాసనసభ్యులు ఆదినారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది ఎగ్జిబిట్స్ను ప్రదర్శించే అవకాశం ఉందన్నారు. ఒక్కొక్క పాఠశాల నుండి గైడ్ చేసేందుకు ఒక ఉపాధ్యాయుని మాత్రమే అనుమతి ఉంటుందని అదేవిధంగా ఒక విద్యార్థి ఒక ఎగ్జిట్ మాత్రమే చేయాలని, జిల్లా స్యిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు రాష్ట్రస్థాయికి వెళ్తారన్నారు గతంలో జిల్లా నుండి ముగ్గురు విద్యార్థులు జాతీయస్థాయిలో ఎంపికై రికార్డ్ సృష్టించారన్నారు. జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులకు ఐఐటీలో రెండు శాతం రిజర్వేషన్ కూడా వర్తిస్తుందని తెలిపారు. ఈ సైన్స్ ఫెయిర్ జూనియర్ సీనియర్ రెండు విభాగాల్లో విభజించి పోటీల నిర్వహించి ఏడు బహుమతులు ఉంటాయన్నారు. ఐటీడీఏ విద్యార్థులకు ప్రత్యేకంగా పోటీలో నిర్వహించి వారికి ఏడు బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసే విద్యార్థిని విద్యార్థులకు భోజనం, వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రవాణా ఏర్పాట్ల కొరకు కృషి చేస్తున్నామన్నారు. ఎగ్జిబిట్స్ చేసే విద్యార్థిని విద్యార్థులు ఈనెల 17వ తేదీ సాయంత్రం లోపు ఆన్లైన్లో గాని కళాశాలకు వచ్చి ఆఫ్లైన్లో గాని నమోదు చేసుకోవాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో జిల్లా నుండి అనేకమంది ప్రముఖులు హాజరవుతున్నారన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ ఆఫీసర్ చలపతి రాజు ఏఎంఓ నాగరాజు శేఖర్ , మండల విద్యాశాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్, ప్రిన్సిపాల్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలో సత్వర చర్యలు చేపట్టాలి







మొదటి పేజీ తరువాయి

అదేవిధంగా జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన పలు భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల గురించిన వివరాలను కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల పరి ష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు చైర్మన్ ను కోరారు.భూ వివాదాలకు సంబంధించిన కేసులు, అట్రాసిటీ కేసుల పరిష్కారం ఎన్ని రోజుల్లో జరుగుతుందని కలెక్టర్, పోలీస్ అధికారులను చైర్మన్ అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో ఎంతమంది బాధితులకు పరిహారం అందిందని వివరాలను జిల్లా సాంఘిక సంక్షేమ అధికారిని అడిగి తెలుసుకున్నారు. పంచాయితీ, విద్యాశాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా ఉపాధి కల్పనా శాఖ, జిల్లా వ్యవసాయ శాఖ, వైద్య శాఖ ల పరిధిలో ఎంతమంది ఎస్సీ ఎస్టీ ఉన్నారు,ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి తీసుకుంటున్న చర్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో కస్తూరిబా , అంగన్వాడీ కేంద్రాలు ఎన్ని ప్రభుత్వ భవనాల్లో ఉన్నాయి ఎన్ని అద్దె భవనాల్లో ఉన్నాయి అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద ఎన్ని పాఠశాలలలో పనులు చేపట్టారు, ఇంకా ఎన్ని పెండింగ్ ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.అనంతరం చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలన్నారు. త్వరితగతిన కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలను తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. అదేవిధంగా ప్రతి నెల చివరి వారంలో సివిల్ రైట్స్ డే తప్పకుండా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్‌కు సూచించారు. గ్రామాలలో నిర్వహించే సివిల్ రైట్స్‌డేకు అన్ని కులాలు హాజరయ్యేలా అధికారులు చూడాలన్నారు. సివిల్ రైట్స్ డే నిర్వహణ కు సంబంధించి సంవత్సర కాలానికి తహసీల్దార్, ఎస్సై కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. సివిల్ రైట్స్ డే అవగాహన కార్యక్రమాల్లో భాగంగా భూ సమస్యలు, మూఢనమ్మకాలు, తదితర సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సివిల్ రైట్స్ డే ను నిర్వహించకపోతే చర్యలు ఉంటాయన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల బాధితులకు పరిహారం అందే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. భూముల సమస్యలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుని ఎస్సీ ఎస్టీలకు న్యాయం చేయాలన్నారు. బాధిత ఎస్సీ ఎస్టీలకు కమిషన్ అండగా నిలుస్తుందన్నారు. మెస్ చార్జీలు పెంచినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో ఎస్టి, ఎస్సీ లకు ప్రత్యేక కోర్టు మంజూరుకు కృషి చేస్తానన్నారు. భద్రాచలం మొబైల్ కోర్టు న్యాయమూర్తి నియామకానికి తగిన చర్యలు తీసుకున్నట్లు త్వరలోనే అన్నారు. అదేవిధంగా గురుకుల పాఠశాలలో, కస్తూరిబా విద్యాలయాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి నెలకొన్న సమస్యలను గుర్తించాలని, వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో నమోదైన మొత్తం కేసులపై తహసీల్దారుల నుండి ప్రాథమిక నివేదికలు అందాయని, వాటిపై 30 రోజులలో పరిష్కరించి సమగ్ర నివేదికను కమిషన్ కు అందజేస్తామని తెలిపారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో గడిచిన 10 సంవత్సరాలలో 893 ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదయాయని, వాటిలో 31 కేసులు పెండింగ్లో ఉన్నాయని 30 రోజుల్లో పరిష్కరించి సమగ్ర నివేదికలు కమిషన్ కు అందిస్తామని తెలియజేశారు. భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలు జిల్లాలో అధికంగా ఉన్నారని, వారి యొక్క సమస్యలు మరియు భూ తగాదాలు త్వరితగతిన పరిష్కరించడానికి అధికారులు తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ కంపెనీలు మాత్రమే కాకుండా ప్రైవేటు సంస్థలలో కూడా ఎస్సీ ఎస్టీలకు ఉపాధి కల్పనలో రిజర్వేషన్ కల్పించాలని దానికి గాను చర్యలు చేపట్టాలని కమిషనర్ ను కోరారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, రాష్ట్ర ఎస్‌టిఎస్‌సి కమిటీ సభ్యులు రాంబాబు నాయక్, నారాయణ, ప్రవీణ్,ఆర్టీవోలు మధు, దామోదర్ రావు, షెడ్యూల్ తెగల అభివృద్ధి శాఖ అధికారి అనసూయ, జిల్లా అధికారులు, తాసిల్దారులు ఎస్సీ ఎస్టీ కమిటీ సభ్యులు ఏనుమూరి లక్ష్మీబాయి, రవికుమార్, లావుడియా సామ్య, లకావత్ వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు తదితరు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతు లకు సౌకర్యాలు కల్పించాలి

**-సిపిఐ (ఎమ్ ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానం లో రైతులకు వరి ధాన్యం కింటాకు 500 బోనస్ లు ఇస్తామని వాగ్దానం చేశారని కానీ ఆచరణలో మాత్రం అమలు కావటం లేదని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం సత్తుపల్లి మండలం కాకరపల్లి సొసైటీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం కొనుగోలు సరిగా లేకపోవడంతో రైతుల ప్రవేట్ వ్యాపారస్తులకు అయిన కాడికి తగనముకుంటున్నారు రైతుల పండించిన పంట క్వింటాకు 2000 రూపాయలు రావడం లేదు. రైతుల ఒత్తిడి మేరకు ఎట్టకేలకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను తెరవడం జరిగిందని యాడ్ లో కనీసం రైతులకు మౌలిక సౌకర్యాలు కల్పించడం లేదని వర్షం వస్తే ధాన్యంపై కప్పడానికి టార్ప్ లీన్ ఇవ్వటం లేదని రైతుల ప్రైవేటుగా తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉన్నదని వారు అన్నారు .యార్డులో పనిచేస్తున్న హమాలీల చార్జీలు కూడా రైతుల దగ్గర వసూలు చేస్తున్నారని, తేమ పేరుతో సరిగా ధాన్యం కొనుగోలు చేయడం లేదని తారం పేరుతో చక్వింటాకు 2కేజీ లు ధాన్యం తీస్తున్నారని, ఈ ప్రయాసలన్నీ పడలేక ప్రభుత్వంపై నమ్మకం లేక ప్రవేట్ వ్యాపారస్తులను ఆశ్రయిస్తున్నారని హమాలీ కార్మికులు కు బయట రేట్ల కంటే తక్కువగా చెల్లిస్తున్నారని వారు అన్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో రైతు ధాన్యాన్ని ఎలాంటి కొర్రీలు లేకుండా కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ధాన్యం కప్పటానికి పట్టాలు ప్రభుత్వం ఇవ్వాలని, యాడ్ లో పనిచేస్తున్న హమాలీల కూలీనీ రైతుల దగ్గర నుండి కాకుండా ప్రభుత్వమే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు అమర్లపూడి శరత్, కాకర్ల పల్లి గ్రామ కమిటీ నాయకులు బొజ్జ వెంకటేశ్వర్లు, కృష్ణ, ప్రగతిశీల హమాలీ కార్మిక సంఘం నాయకులు వాసం శ్రీనివాస్, బట్ట వెంకన్న, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు శివాలయం ప్రాంగణంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ

**మహిళా చైర్మన్ బాగం నీరజ**

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ నవంబర్ 12 :**





మండల పరిధి పుల్లయ్యబంజర్ రోడ్ లో గల శివాలయం లో కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మహిళా చైర్మన్ భాగం నీరజ శివాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందులో భాగంగా ప్రాంగణంలోఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె రైతులతో కాసేపు ముచ్చటించారు రైతులు కాటా వేయటం లో గాని ధాన్యం కొనుగోలు ముమ్మరంగా జరుగుతున్నట్లు రైతులు వివరించారు . ఈ కార్యక్రమంలో భూక్యా శివకుమార్ నాయక్, మట్టా రామకృష్ణ, యన్ యస్ యు ఐ మురళీ, శ్రీను ఆమె వెంట రైతులు వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మధిర మండల ఏ.ఓ గా సాయి దీక్షిత్ బాధ్యతలు

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**



ప్రభుత్వ సాధారణ ఉద్యోగుల బదిలీలలో భాగంగా మధిర మండల వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహిస్తున్న డీ.ఎన్. కే. శ్రీనివాసరావు భద్రాద్రి జిల్లా కొత్తగూడెం మండలానికి బదిలీపై వెళ్లారు. భద్రాద్రి జిల్లా కొత్తగూడెం మండల వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహిస్తున్న కె.సాయి దీక్షిత్ డిప్యూటేషన్ బదిలీపై మధిర మండలానికి వచ్చారు. మంగళవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అన్నివేళల్లో అందుబాటులో ఉంటూ సేవలను అందిస్తానని తెలిపారు. రుణమాఫీ పై ఎలాంటి సందేహాలు ఉన్న సంప్రదించవచ్చని ఇప్పటివరకు రుణమాఫీ జరిగిన రైతులు వారి ధ్రువపత్రాలతో రైతు వేదికలలో సంప్రదించాలన్నారు. రైతులకు ఎరువులు విత్తనాలు సకాలంలో అందేటట్లుగా పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు.

# వైద్య విద్యార్థినికి ఆర్థిక చేయూత అందించిన

**-పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



విద్యారంగంలో ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్య కు ఆర్థిక చేయూతనందిస్తున్న పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ మంగళవారం మరో విద్యార్థినికి ఆర్థిక చేయూత అందించింది. ఖమ్మం నగరానికి చెందిన గజెల్లి వెంకన్న, కృష్ణవేణి దంపతుల కుమార్తె పూజిత నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రవేశం పొందింది.కుటుంబ సభ్యుల అభ్యర్థన మేరకు చేయూత అందించాలని ట్రస్ట్ నిర్ణయించింది.కుంచకూరి సతీష్,, ఝాన్సీ కుమారి పెళ్లి రోజు సందర్భంగా వారి ఆర్థిక సహకారం,పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు జిల్లాకలెక్టరేట్ లో జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ చేతులమీదుగా జ్ఞాపిక తో పాటు ఇరవైవేలరూపాయల చెక్కు విద్యార్థిని పూజితకు అందజేశారు.ఈకార్యక్రమంలో పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ ఛైర్మన్, విశ్రాంత ఉపాధ్యాయులు పరిశ పుల్లయ్య, విద్యార్థిని తండ్రి గజెల్లి వెంకన్న, నాగబాబు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మత్తుతో భవిష్యత్తును చిత్తు చేసుకోవద్దు

**-సింగరేణి హెడ్ క్వార్టర్లో కళాశాలలో డ్రగ్స్ వ్యతిరేక దినం**




**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్1)రాష్ట్రంలో మండలంలో మత్తుతో యువత తమ భవిష్యత్తునా నాశనం చేసుకోవద్దని కారేపల్లి ఎస్సై ఎన్.రాజారాం సూచించారు. మంగళవారం కారేపల్లి ప్రభుత్వం జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాల వ్యతిరేక దినంను జరిపారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ ఎన్.విజయకుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్సై మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలనే లక్ష్యంతో చదువుపై శ్రద్ధ పెట్టాలని కోరారు. సరదాగా చేసేది బానిసగా మార్చుతుందని యువత మత్తుకు దూరం ఉండాలన్నారు. మాదక ద్రవ్యాలను వినియోగించినా, రావాణా చేసిన కఠిన శిక్షళు ఉంటాయన్నారు. ఆనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు సుధారాణి, తమ్మిశెట్టి శ్రీనివాస్, శేఖప్రసాద్ తదితరులు పాల్గన్నారు.

# పేకాట స్థావరాలపై పోలీసుల దాడి





**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

పేకాట సవరాలపై పోలీసులు దాడి చేసిన సంఘటన మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామ శివారులో చోటు చేసుకుంది ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపిన వివరాల ప్రకారం పిండిప్రోలు గ్రామానికి చెందిన కొందరు పేకాట ఆడుతున్నానె పక్క సమాచారం అందుకున్న పోలీసులు పేకాట స్థావరాలపై దాడి చేసి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు వీరి నుంచి 2350 నగదు మూడు బైకులు, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలియజేశారు.

# ఓర్సు గురువమ్మ మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



వైరా మండలం గోవిందాపురం గ్రామానికి చెందిన గొల్లపూడి మాజీ ఉప సర్పంచ్ ఓర్సు నర్సింహారావు మాతృమూర్తి గురువమ్మ మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు. గురువమ్మ మృతి వార్తను బీఆర్ఎస్ వైరా రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు ఫోన్ ద్వారా నామకు తెలియ జేయగా, నామ మృతురాలి కుమారుడితో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నామ ఓర్సు నర్సింహారావు, కృష్ణ తో పాటు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వారి మాతృమూర్తి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడ్ని ప్రార్థించారు. ఈ సందర్భంగా గురువమ్మ మృతికి నామ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సిపి



**సూర్య ప్రతినిధి ఖమ్మం**

మంగళవారం తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల, షెడ్యూల్ తెగల కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఖమ్మంలో పర్యటించారు ఆయనతోపాటు సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్, రాంబాబు నాయక్ లు కూడా పాల్గొన్నారు. అంతకుముందు వారిని ఎన్ఎస్పీ అతిథి గృహంలో ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందించి స్వాగతించారు

# అంగరంగ వైభవంగా ప్రారంభమైన ఎద్దుల బలప్రదర్శన పోటీలు





నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

మండలం లోని రాజేశ్వరపురం లో ఒంగోలు జాతి ఎద్దుల బల ప్రదర్శన పోటీలను మంగళవారం రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి ప్రారంభించారు.కార్తీక పౌర్ణమి సందర్భంగా గ్రామంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల స్థాయిలో ఒంగోలు జాతి ఎద్దుల బలప్రదర్శన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు మంచి స్పందన లభించింది.తొలి రోజు రెండు పళ్ల విభాగంలో నిర్వహించిన పోటీలలో ఏపీ లోని గుంటూరు జిల్లా పత్తిపాడు కు చెందిన పమ్మిడి అంజయ్య జత విజేతగా నిలిచింది.



సూర్యాపేట జిల్లా మఠంపల్లి కి చెందిన గాదె అషారెడ్డి జత ద్వితీయ స్థానం దక్కించుకున్నారు. పల్నాడు కు చెందిన శ్రావణి నాయుడు.జననీ నాయుడు లకు చెందిన జత తృతీయ స్థానం పొందాయి.గుంటూరు జిల్లా పెదకాకాని మండలం జక్కులపాడు కు చెందిన నవీన్ కుమార్ నాలుగవ స్థానం ను సంపాదించారు.ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం గుట్ట వారి పాలెం కు చెందిన నర్సింహారావు జత ఐదో స్థానంలో పొందారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, సొసైటీ చైర్మన్ తన్నీరు కృష్ణమూర్తి, ఎర్రబోయిన నరసయ్య, సొసైటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, కొర్లకుంట నాగేశ్వరరావు, యొనికి జానకి రామయ్య, కుక్కల హనుమంతరావు, బచ్చలకూరి నాగరాజు, చిట్యాల రమేష్ కడియాల నరేష్ దండ సత్యనారాయణ,ఇస్లావత్ బాలాజీ,ఆర్ నవీన్,కే ఉపేందర్,సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభానికి పబ్లిక్ టాయిలెట్లు సిద్ధం

## -నేడు ప్రారంభించనున్న వైరా ఎమ్మెల్యే

సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి నవంబర్12) మండలంలోని మాధారం డోలమైట్ మైన్స్ సీఎస్ఆర్ నిధులతో కారేపల్లి బస్టాండ్ సెంటర్లో నిర్మించిన మరుగుదొడ్ల ఎటకేలకు ఉపయోగంలోకి రానున్నాయి. నిర్మాణం జరిగి రెండేండ్లు అయినా వాటిలో నీరు,విద్యుత్ సౌకర్యాలు లేక పోవటంతో అని నిరుపయోగంగా మిగిలాయి. పబ్లిక్ టాయిలెట్ల నిరుపయోగంపై గ్రామస్తులు ఇటీవల కారేపల్లికి వచ్చిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్నాయక్ దృష్టికి తీసుకవచ్చారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే పబ్లిక్ టాయిలెట్లలో సౌకర్యాలు కల్పించి వెంటనే ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీంతో ఎంపీడీవో సురేందర్, ఎంపీవో మల్లెల రవీంద్ర ప్రసాద్ లు డోలమైట్స్ మైన్స్ అధికారులతో మాట్లాడి




టాయిలెట్లు వినియోగించటానికి కావల్సిన వసతులను కల్పించారు. మంగళవారం ప్రభుత్వ, మైన్స్ అధికారులు కారేపల్లి బస్టాండ్ సెంటర్లో నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ మరుగుదొడ్లను బుధవారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ చేతుల మీదిగా ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మేదరి వీరప్రతాప్,హనీఫ్, ఆదెర్ల రాములు, షఫీ, గ్రామస్తులు తురక నారాయణ తదితరులు ఉన్నారు.

# రైతు డిక్లరేషన్ అంతా బోగస్.. అందులోని హామీలు ఏమైనయ్

కూసుమంచి సూర్యా మేజర్ న్యూస్....

కాంగ్రెస్? పార్టీ రైతు డిక్లరేషన్?లోని హామీలు బోగస్ అని తేలిపోయాయని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి 11 నెలలు అయినా అందులోని ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని దుయ్యబట్టారు.వడ్ల కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మిల్లర్లతో కుమ్మక్కై రైతులను హరిగోశపెడుతున్నదని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి తీవ్రంగా ఆరోపించారు. బిజెపి నాయకులు కార్యకర్తలతో కలిసి కూసుమంచి మండలం పాలేరులోని దాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఆయన ధాన్యం కాంటాల కోసం వెయిట్ చేస్తున్న రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా రైతులు కాంటా పూర్తి అయిన తర్వాత ట్రక్ చిట్ ఇవ్వడంలేదని శ్రీధర్ రెడ్డి దృష్టికి తీసుకురాగా ఆయన ఐకెపి వ్యవసాయ అధికారులను ఈ విషయమే నిలదీశారు. ఐకెపి సిబ్బంది మేము ట్రక్ చిట్ లను మిల్లర్లు ఇస్తున్నామని రైతులకు ఇవ్వడం లేదని చెప్పగా శ్రీధర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రమంతా ఇదే పరిస్థితి నెలకొని ఉన్నదని కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం వడ్లకు 2320 రూపాయలు మద్దతు ధర ఇచ్చి హమాలీ గోనెసంచులు స్తుతినిపోస ట్రాన్స్పోర్ట్ కొనుగోలు కేంద్రం యొక్క ఏజెన్సీకి కమిషన్ ఇస్తున్నప్పటికీ కూడా రాష్ట్ర ప్రభుత్వం దున్నపోతు మీద వర్షం పడ్డ చందంగా వ్యవహరిస్తున్నదని సాక్షాత్తు మంత్రి నేతృత్వం వహిస్తున్న నియోజకవర్గం లోని తూకం పూర్తయిన తర్వాత ట్రక్ చిట్ ను ఎందుకు ఇవ్వడం లేదో మంత్రి శ్రీనివాస్ రెడ్డి చెప్పాలని శ్రీధర్ రెడ్డి డిమాండ్





చేశారు, ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు అన్యాయం చేస్తే బిజెపి సహించదని వెంటనే దిద్దుబాటు చర్యలు ప్రారంభించక పోతే బిజెపి ఆధ్వర్యంలో ఉద్యమ బాట పడతామని కొండపల్లి శ్రీధర్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవికుమార్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తక్కెళ్ళపల్లి నరేంద్రరావు, బిజెపి పాలేరు అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్ రెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి నకిరికంటి వీరభద్రం, హటియా నాయక్, బిజెపి మండల అధ్యక్షులు బజ్జూరు మల్లారెడ్డి, పాగర్తి సుధాకర్, బొడ్డుపల్లి ప్రసాద్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గడ్డం వెంకటేశ్వర్లు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సుదర్శన్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు రవి రాథోడ్, దాసరి వెంకటేశ్వర్లు, పొన్నం ఉపేందర్ నాయుడు, నల్లమాస్ శ్రీనివాస్, వి.నరేష్ మట్టి రాములు, గుండా ఉపేందర్ రెడ్డి, చెరుకుపల్లి వెంకటేష్, దారమల్ల ఉపేందర్, లంకపల్లి సాగర్, కోరుట్ల వీరన్న పాల్గొన్నారు.

# పంట అవశేషాలు సుస్థిర యాజమాన్యం

-స్వల్పకాలిక వరి రకాలను ఎన్నుకోవడం ద్వారా త్వరగా కోతలు చేపట్టి పంట వ్యర్థాలను నేలలో కలియదున్నుకోవాలి.

-పంట మార్పిడి చేయడంతో పంట అవశేషాలు యాజమాన్యం సులువుగా ఉంటుంది.

-పంట అవశేషాలను సైలేజ్‌గా పశుగ్రాసాలుగా వాడుకోవడం



ఖమ్మం (సూర్య బ్యూరో):

పంట అవశేషాలను వివిధ రకాల జీవుల సమ్మేళనంతో (వేస్ట్ డికంపోజర్) కంపోస్టింగ్ పద్ధతిలో వాడుకోవడం ద్వారా నేల భౌతిక మరియు రసాయన లక్షణాలు మెరుగుపడడమే కాకుండా భూసారం మరియు నీరు నిలుపుకునే శక్తి పెరుగుతుంది. కూసుమంచి సూర్యా మేజర్ న్యూస్.... మండలంలోని మల్లాయిగూడెం గ్రామంలోని వరి పంట అవశేషాలను తగలబెట్టిన పంట క్షేత్రాలను మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పంట కోతలు పూర్తయిన తర్వాత మిగిలిన అవశేషాలను అక్కడక్కడ తగలబెట్టడం గమనించడం జరిగిందనీ, ఈ విధంగా చేయడం వలన భూమిలో ఉన్న ఉపయోగకరమైన సూక్ష్మజీవులు చనిపోవడమే కాకుండా సేంద్రియ కర్బనం కూడా దెబ్బతింటుందని తెలియజేశారు.ఈ విధంగా తగలబెట్టడం ద్వారా వాతావరణ కాలుష్యం పెరగడంతోపాటు భూమి యొక్క భౌతిక స్థితి కూడా దెబ్బతింటుంది.కావున రైతు సోదరులు పంట అవశేషాలు తగలబెట్టకుండ భూమిలో కలియదున్నాలి. ఇలా చేయటం వలన భూమిలో సేంద్రియ పదార్థం పెరిగి నేల గుల్లబారుతుంది. వరి పంటలో ఒక ఎకరంలోని పంట అవశేషాలను నేలలో కలియదున్నడం ద్వారా 36.8% కార్బన్,నత్రజని 1% ,భాస్వరం 0.06% భూమిలో కలుస్తుంది. అదే విధంగా ఒక ఎకరంలోని వరి పంట అవశేషాలను కాల్చడం ద్వారా 920-1380 కేజీల సేంద్రియ కర్బనం,25-3 7.5 కేజీల నత్రజని,1.5 -2.25 కేజీల భాస్వరం ,62.5-93.75 కేజీల పొటాష్ గాలిలో కలిసిపోతుందని తెలియజేశారు.కావున రైతులు పంట అవశేషాలను తగలబెట్టకుండా భూమిలో కలియదున్నాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి రామడుగు వాణి, రైతులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్‌ఫోన్ రికవరీ...

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....



పోలీస్ స్టేషన్ పరిధిలో చరవాణిలను పోగొట్టుకున్న వారికి రికవరీ చేసి బాధితుడికి తిరిగి అప్పగిం చారు .కూసుమంచి గ్రామానికి చెందిన లలితా రాణి ఆమె తన సాంసంగ్ మోడల్ గల ఫోన్ ,దాని విలువ 15,000/- రూపాయలు గల మొబైల్ ను తేది.12. 08.2024 నాడు పోగొట్టుకొని, తేది. 13.08.2024 నాడు కూసుమంచి పోలీస్ స్టేషన్ నందు కంప్లైంట్ ఇవ్వగా, పోలీస్ వారి సిఈఐఆర్ పోర్టల్ నందు అప్లై చేసి, పోలీసు వారు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, టెక్ టీం అపరేటర్ అయిన పిసి 3003- తేజావత్ రమేష్ చాకచక్యంగా వ్యవహరించి పోగొట్టుకున్న ఫోన్ ను, ఇక దొరకదు అని అనుకున్న ఫోన్ ను కనిపెట్టి బాధితురాలికి పోగొట్టుకున్న ఫోన్ ను కూసుమంచి ఎస్సై నాగరాజు బాధితురాలికి అప్పగించడం జరిగింది. తద్వారా బాధితుడు ఆనందాన్ని వ్యక్త పరచి, పోలీసు వారికీ కృత్తజతలు తెలియ జేసినారు.

# ధాన్య కొనుగోలుకు సిద్ధంగా ఉండాలి

**-కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని వసతులు**

**-ధాన్య కొనుగోలు కేంద్రాల పై మండలాల వారిగా అధికారులతో సమీక్ష చేసిన అదనపు కలెక్టర్లు**







**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ధాన్య కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులతో కొనుగోలుకు సంసిద్దంగా ఉండాలని అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మండల తహసిల్దార్లు, ఎంపిడిఓ లతో ధాన్య కొనుగోలు కేంద్రాల నిర్వహణపై అదనపు కలెక్టర్లు సమీక్షించారు.మండలాల వారిగా ధాన్య కొనుగోలు కేంద్రాలు, సన్న, దొడ్డు రకాల కొనుగోళ్ళకు ఎన్ని కేంద్రాలు, కేంద్రాలకు సరిపోను స్థల లభ్యత, వసతులు, పరికరాలు అన్ని ఉన్నవి, ధాన్యం కొనుగోలుకు వస్తుందా, సమస్యలు ఉన్నాయా అదనపు కలెక్టర్లు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో 288888.78 ఎకరాల్లో వరి సాగుచేయగా, 664444.2 మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనా ఉన్నట్లు వారు అన్నారు. మొత్తం 324 ధాన్య కొనుగోలు కేంద్రాల ఏర్పాటుచేసినట్లు వారు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 31008 ఎకరాల్లో వరి కోతలు జరగగా, 25672 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరినట్లు అదనపు కలెక్టర్లు అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం 24 గంటల లోపు సంబంధిత మిల్లుకు రవాణా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రతి కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్లు అందుబాటులో ఉండాలన్నారు. ఎఫ్ఏక్యూ ప్రమాణాల పై రైతులకు అవగాహన కల్పించాలని, తేమ శాతం, తాల్ సరిచూసుకొని ధాన్యం కేంద్రాలకు తెచ్చే విధంగా చైతన్యపరచాలని తెలిపారు. రోడ్లపై ధాన్యం ఆరబోతపై ప్రమాదాలు జరగకుండా, ప్రజల రక్షణకు చర్యలు చేపట్టాలన్నారు. Activity కేంద్రాల మార్పులు, చేర్పులు ఉంటే వెంటనే దృష్టికి తేవాలని అదనపు కలెక్టర్లు అన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్లు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరస రఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మండల తహశీల్దార్లు, ఎంపిడివోలు, అధికారులు పాల్గొన్నారు.

# గ్రూప్- 3 పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి.....

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ**

**-నవంబర్ 17న రెండు సెషన్స్, 18న ఉదయం గ్రూప్ 3 పరీక్షల నిర్వహణ**

**-87 పరీక్షా కేంద్రాలలో 27 వేల 984 మంది అభ్యర్థులకు ఏర్పాట్లు**

**-గ్రూప్ 3 పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం జిల్లాలో గ్రూప్-3 పరీక్షల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి టిజిపిఎస్సి గ్రూప్ -3 పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించి, పరీక్షా నిర్వహణ విధుల అధికారులకు చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఆదేశాల ప్రకారం నవంబర్ 17 ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లు, నవంబర్ 18న ఉదయం గ్రూప్ 3 పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు పక్కాగా జరగాలని అన్నారు. పరీక్ష ముందు రోజు, పరీక్ష రోజు పరీక్ష నిర్వహణ విధుల అధికారులు చేయవలసిన పనులపై పూర్తి అవగాహన ఉండాలన్నారు.గ్రూప్-3 పరీక్షకు జిల్లాలో మొత్తం 27 వేల 984 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని, వీరి కోసం 87 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. పబ్లిక్ సర్వీస్ కమీషన్ సూచనల ప్రకారం ఖమ్మంలోని విజయ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్, ఎస్.బి.ఐ.టి ప్రిన్సిపాల్ లను రీజనల్ కో ఆర్డినేటర్లుగా నియమించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. పరీక్షకు సంబంధించి ప్రశ్నాపత్రాలు, ఇతర ముఖ్యమైన సామాగ్రి ప్రభుత్వ వైద్య కళాశాల ఓల్డ్ ట్రెజరీ రూమ్ లో భద్రపరచడం జరుగుతుందని అన్నారు. ప్రతి 3 నుంచి 5 పరీక్ష కేంద్రాలకు తహసిల్దార్ ఆధ్వర్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేసామని, ఏ దశలోనూ పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా పరీక్షలు జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ సూచించారు. గ్రూప్-3 పరీక్షల నిర్వహణకు ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి అక్కడ అవసరమైన మౌళిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రశ్నా పత్రాలను పరీక్షా కేంద్రాలకు తరలించేందుకు వీలుగా ఎంపీడీవోలను జాయింట్ రూట్ అధికారులుగా నియమించామని అన్నారు. ప్రతి 150 మంది అభ్యర్థులకు ఒక జూనియర్ అసిస్టెంట్ క్యాడర్ సిబ్బందిని ఐడెంటిఫికేషన్ అధికారులుగా నియమించామని, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా పరిశీలించి పరీక్షా కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్వో ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, పరీక్షల కోఆర్డినేటర్లు కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# జెన్పాక్ట్‌కు ఎంపికైన 36 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థులు





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ప్రముఖ అంతర్జాతీయ సంస్థ జెన్పాక్ట్ కు తమ కళాశాల నుండి 36 మంది విద్యార్థులు ఎంపికై నట్లు కళాశాల చైర్మన్ జి. కృష్ణ తెలిపారు. మంగళ వారం కళాశాల ప్రాంగ ణంలో నిర్వహించిన ప్లేస్మె ంట్కు ముఖ్య అతిధిగా హాజరైన కృష్ణ, విద్యార్థుల ను ఉద్దేశించి ప్రసంగిస్తూ, లేఆఫ్ ల పేరుతో ఉద్యోగస్తులను తొలగిస్తున్న ఈ తరుణంలో కూడా తమ కళాశాల విద్యార్థులు చివరి సంవత్సరం మిగిలి ఉండగానే ఉద్యోగాలు ఇప్పిస్తున్నామని వారు తెలిపారు. సాధించిన ఉద్యోగాన్ని నిలబెట్టుకొనేలా కృషి చేయాలని వారు విద్యార్థులకు సూచించారు. తెలంగాణా అకాడమీ ఫర్ సిల్క్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) మరియు జెన్పా క్ట్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎంపికలో 36 మంది విద్యార్థులు తదుపరి రౌండ్కు ఎంపిక అయినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. కంటెంట్ మోడరేటర్ ఉద్యోగానికి గాను తదుపరి ఎంపిక వరంగల్ నిర్వహిస్తారని, చివరి దశలో ప్రతిభ చూపిన వారికి నెలకు 15,000 రూపాయలు ని వారు తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను వారు అభినందించారు.అర్హత సాధించిన విద్యార్థులను ఉద్దేశిస్తూ తమ కళాశాల నుండి విద్యార్థులు ఉద్యోగాలతో బైటికి వెళ్ళేలా ప్రణాళికలు రచించామని కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ తెలిపారు. విద్యతో పాటు ఉద్యోగం అనే ధ్యేయంగా పని చేస్తున్నామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో టాస్క్ ఖమ్మం జిల్లా రిలేషన్ షిప్ ఆఫీసర్ పి. దినేష్, జెన్పాక్ట్ హెచ్.ఆర్. క్యాంపస్ రిక్రూట్మెంట్ టి. సామ్ సంగ్, కళాశాల అక డమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, గుండాల ప్రవీణ్ కుమార్, డా. జె. రవీంద్రబాబు, డా. యన్. శ్రీనివాస రావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ పాల్గొన్నారు.

# 24న కమ్మ వన సమారాధాన

**-వన భోజనాల విజయవంతానికి కమిటీల ఏర్పాటు**

**-మీడియా సమావేశంలో కమ్మ మహాజన సంఘం నేతలు**

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్ :**



ఖమ్మం కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భ ంగా ఈనెల 24న వన సమారాధాన (వన భోజనాల) కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కమ్మ మహాజన సంఘం నేతలు తెలిపారు. మంగళవారం వెలుగుమట్ల అటవీ పార్కులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ ఏడాది ప్రత్యేకంగా వనంలోనే వన భోజనాలు పెట్టాలనే ఆలోచనతో వినూత్నంగా ఖమ్మం నగర పరిధిలోని వెలుగుమట్ల అటవీ పార్కులో కమ్మ వన సమారాధాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. వన భోజనాల కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కమిటీలను ఏర్పాటు చేశామని తెలిపారు. పార్టీలకు అతీతంగా జరిగే ఈ కార్యక్రమానికి కమ్మ సోదర, సోదరీమణులు అందరూ హాజరైవిజయవంతం చేయాలని కోరారు. వన భోజనాల కార్యక్రమంలో ఈ ఏడాది ఆటపాటలతో పాటు పలు సంస్కృతిక కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా గ్రామీణ క్రీడలైనటువంటి కబడ్డీ, వాలీబాల్, ఇతరత్రా పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఖమ్మం నగరంలోని అన్ని ప్రధాన సెంటర్ల నుంచి వెలుగుమట్ల పార్కుకు బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి కమ్మ ప్రజాప్రతినిధులందరిని ఆహ్వానిస్తున్నామని నిర్వహకులు తెలిపారు. ఈ సమావేశంలో నిర్వహకులు వెజళ్ల సురేష్, గుడవర్తి నాగేశ్వరరావు, రావూరి సైదుబాబు, చంద్ర రాంబాబు, జట్ల శ్రీను, పోట్ల వీరేందర్, తూము శివ, నెల్లూరి కోటేశ్వరరావు, బోజడ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి వైజ్ఞానిక సదస్సుకు మంత్రులను ఆహ్వానించిన ఎమ్మెల్యే జారే

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –**





నియోజకవర్గ పరిధిలోని అన్నపురెడ్డిపల్లి గ్రామంలో ఈనెల 18, 19, 20 తేదీలలో సాంఘిక సంక్షేమ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించే జిల్లాస్థాయి వైజ్ఞానిక సదస్సు కార్యక్రమానికి రావలసిందిగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ కోఆపరేటివ్ చేనేత మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావును, రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ, పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డిని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మంగళవారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికలు అందజేశారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి-మల్లు నందిని



–దాత పూర్ణ చంద్రారెడ్డి సాయంతో క్రీడలు.

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్**

మండల స్థాయి పాఠశాల క్రీడలు. విజయవంతంగా బనిగండ్లపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం నిర్వహించారు. అమ్మ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి మల్లు నందిని భట్టి విక్రమార్క విజేతలకు బహుమతులు అందజేశారు. బాల బాలికలు కబడ్డీ, ఖో,ఖో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. టోర్నమెంటు బనిగండ్లపాడు పూర్వ విద్యార్థులు,కోన రమేష్,జంగా.గుర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు . క్రీడ దాత యరమల పూర్ణ చంద్రారెడ్డి వితరంతో క్రీడాకారులకు భోజనం, విజేతలకు షీల్డ్ లు అందించారు. ఈ పోటీల్లో బాలురు విభాగంలో కబడ్డీ మొదటి బహుమతి జడ్పీఎస్ఎస్ భీమవరం, ద్వితీయ బహుమతి శ్రీ భాస్కర మెమోరియల్ మీ నవోలు గెలుపొందారు. ఖో.ఖో బాలికల విభాగం మొదటి బహుమతి జడ్పీహెచ్ఎస్ భీమవరం,ద్వితీయ బహుమతి జెడ్పిహెచ్ఎస్ మామునూరు గెలుపొందారు. కబడ్డీ బాలికల విభాగంలో మొదటి బహువ ుతి శ్రీ భాస్కర మీనేవోలు,ద్వితీయ బహుమతి. ప్రథమ బహుమతి జెడ్పిహెచ్ఎస్ భీమవరం., ఈ బహుమతులను అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని,దాత యర్రమల పూర్ణచంద్రారెడ్డి,మండల నాయ ుకుల చేతుల మీదుగా విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్,రామారావు , తిరుపతి రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి డిసిసిబి డైరెక్టర్ ఐలూరు వెంకటేశ్వర్ రెడ్డి, పిసిసి సభ్యులు శీలం ప్రతాపరెడ్డి, ఎంఈఓ మురళీమోహన్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు, శీలం శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు అనుమోలు వెంకట కృష్ణారావు, జిల్లా యూత్ నాయకులు వేజెండ్ల సాయి, గంట మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్ష ురాలు గంట తిరుపతమ్మ, మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు తలపరెడ్డి నాగిరెడ్డి, మండల యువజన నాయకుడు రాజీవ్ గాంధీ, మైనార్టీ సెల్ అధ్యక్షుడు భాష, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేవరకొండ శీనుపెద్ద గోపవరం సొసైటీ అధ్యక్షులు శీలం అక్కిరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యన్నం పిచ్చిరెడ్డి మాజీ సర్పంచ్ జంగా పుల్లారెడ్డి, రిటైర్డ్ హెచ్ఎం పూర్వ విద్యార్థులు బాణాల నరసింహారావు, వెంకట్రావు, లాల్ మొహమ్మద్, శ్రీనివాస్, సత్యనారాయణ గుప్తా, మండల నాయకులు మల్లెల లక్ష్మణరావు,షేక్ ఇస్మాయిల్, బాబురావు, వేమిరెడ్డి వెంకటరెడ్డి, రిటైర్డ్ హెచ్ఎం పాషా, చిన్న కోర ుకొండి ఉన్నత పాఠశాల హెచ్ఎం చిన్న బాబు, క్రీడా పోటీల అబ్జర ్వర్లుగా మామునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం శ్యాం ్, మాటూరుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం శ్రీహరి, దెందుకూరు పాఠశాల పీడీ.చిన్ని, క్రీడల ఆర్గనైజర్ మారబత్తుల. జమలయ్య, ఫిజికల్ డైరెక్టర్స్, బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి,మారబత్తుల నాగేశ్వరరావు, నరాల సాంబశివరెడ్డి, రవికుమార్, గోపిరెడ్డి, విజయ,విద్యార్థులు పాల్గొన్నారు.

# మునగ సాగు సన్న, చిన్నకారు రైతులకు ఒక వరం

**– మునగ పంటలు సాగుపై రైతులు మక్కువ చూపాలి, – జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**– ఉపాధి హామీ పథకం ద్వారా మునగ సాగుకు పెట్టుబడి సాయం పొందండి**







**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–**

రైతులు ఏళ్లనాటి వ్యవసాయం చేస్తూ ఆర్థికంగా ఎదగలేకపోతున్నారని, అందుకనే రైతులు ఆధునిక వ్యవసాయం వైపు మొగ్గుచూపి ఉద్యాన పంటలు సాగు చేసి అధిక లాభాలు పొందాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ రైతులకు సూచించారు. మంగళవారం చంద్రుగొండ రైతు వేదికలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారిని, జిల్లా అడిషనల్ కలెక్టర్ విద్యా చందన ఆధ్వర్యంలో చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, మండలాల రైతులకు మునగ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని రైతులకు మునగ సాగు వల్ల జరిగే లాభాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి మన తరతరాలుగా మన తాతలు, ముత్తాతలు, చూపించిన బాటలోనే వ్యవసాయం చేసుకుంటూ జీవన ఉపాధి పొందుతున్నామని, కానీ నేటికీ కూడా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందటం లేదన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని రైతులు వాణిజ్య పంటలే కాకుండా ఉద్యాన పంటలు కూడా తక్కువ ఖర్చులో సాగు చేసి అధిక లాభాలు పొందే అవకాశాలు ఉన్నాయన్నారు. అందులో ప్రధానంగా మునగ సాగు ద్వారా దేశవ్యాప్తంగా మంచి డిమాండ్ తో పాటు ఆరోగ్యాన్ని పెంపొందించే మంచి ఔషధ గుణాలు కలిగిన పంటగా పేరుపొందిందన్నారు. ఈ మునగసాగు కేవలం మునగ కాయలతోనే కాకుండా మునగ ఆకులు, మునగ గింజలు, కూడా అమ్ముకునే అవకాశం ఉందన్నారు. ఈ సాగు ద్వారా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, రాష్ట్రాల్లోని రైతులు అధిక లాభాలు పొందుతున్నారన్నారు. భద్రాద్రి జిల్లాలో మునగసాగుకు అనువైన వ్యవసాయ భూమి ఉందన్నారు. ఈ ఎండాకాలంలో పొలాలను ఖాళీగా వదిలేయకుండా తక్కువ నీటి ఖర్చుతో మునగ సాగు చేయొచ్చుయని, మునగ సాగుతో ఇతర పంటల కంటే ఎక్కువ లాభాలు పొందవచ్చు అన్నారు. ఈ మునగ సాగుకు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం (ఎన్.ఆర్.ఈ.జి.ఎస్) ద్వారా చిన్న, సన్న, కారు రైతులకు గుంటలు తీయడం, మొక్కలు నాటడం, ఎరువులు వేయడం, మొక్కల పరిశీలన సంరక్షణ, కూలీల ఖర్చులు, మొత్తం ఈ పథకం ద్వారా ఉచితంగా పొందవచ్చు అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఒక ఎకరానికి కూలీల ఖాతాలకు రూ 76, 866 లు, పంట మెటీరియల్ ఖర్చుల కింద రూ 34,500 రైతుల ఖాతాల్లో జమ అవుతాయన్నారు. ఎకరం మునగ సాగుకు కేవలం రైతులకు అయ్యే ఖర్చు రూ 17,874 లు మాత్రమేనన్నారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 200 ఎకరాల్లో మునగసాగు చేపట్టడం జరిగిందన్నారు. అలాగే ఈ మునగ సాగు పామాయిల్, పత్తి, కొబ్బరి, తోటల్లో కూడా అంతర్ పంటగా సాగు చేసుకోవచ్చున్నారు. ఇప్పటివరకు ఏ పంటలపై కూడా ప్రభుత్వం ఇవ్వని వెసులుబాటు మునగ సాగుపై ఇవ్వటం జరిగిందని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మునగ సాగు చేసి అధిక దిగుబడులు, లాభాలు పొంది ఆర్థికంగా రైతులు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి సంధ్యారాణి, ఎంపీడీవో బయ్యారపు అశోక్, అగ్రికల్చర్ ఏడిఏ పి రవికుమార్, ఏవోలు జి వినయ్, జి అనూష, ఇరు మండలాల ఏపీఎంలు, ఏపీవోలు, ఉపాధి హామీసిబ్బంది, వ్యవసాయ విస్తరణ శాఖ అధికారులు, ఇరు మండలాల రైతులు పాల్గొన్నారు.

## అర్బన్ హెల్త్ సెంటర్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి. కళావతి బాయి

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**







జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి. కళావతి బాయి స్థానిక అర్బన్ హెల్త్ సెంటర్, ముస్తాఫానగర్ ను ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రి నిర్వహణ తీరును తనిఖీ చేశారు. సిబ్బంది అందరూ విధులకు హాజరు అవుతున్నారా లేదా హాజరు రిజిస్టర్ చూసి, బయోమెట్రిక్ హాజరును పరిశీలించారు. ఫార్మసీని, ల్యాబ్ ను, స్టోర్ రూమ్ లను పరిశీలించి, ఫార్మసిస్ట్ ను స్టాక్ రిజిస్టర్ ఎందుకు అప్ డేట్ చేయలేదని ఉన్న స్టాక్, ఎక్సపిండిచర్ (ఖర్చు) ఎందుకు తేడా వస్తుంది అని, రిజిస్టర్ సరిగ్గా మెయింటైన్ చెయ్యకపోతే ఈ సారి చర్యలుంటాయని హెచ్చరించారు ఈ సారి నేను వచ్చే నాటికీ అన్ని రిజిస్టర్లు అప్డేట్ ఉండాలని అన్నారు, అలాగే ఓ.పి, ఐ.పి. రిజిస్టర్లను పరిశీలించి రోగులకు సరైన వైద్య సేవలు అంది స్తున్నారా అని పరిశీలించి వైద్య సేవలు విషయములో నిర్లక్ష్యం వహిం చారాదని చెప్పారు . అనంతరం మందుల పట్టికా బోర్డు ను పరిశీలించి ఏ రోజు కా రోజు మందుల వివరాలు బోర్డు నందు ఉంచాలని చెప్పారు. అన్ని వైద్య ఆరోగ్య కార్యక్రమాలు(సేవలు) నిర్దేశించిన సబసెం టర్ పరిధిలో అమలు పరచి ప్రజలకు ప్రభుత్వ వైద్య కార్యక్రవ ాల, వైద్యం పట్ల నమ్మకాన్ని పెంచాలని చెప్పారు.

ఆసంక్రమణ వ్యాధుల కార్యక్రమం, సంక్రమణ వైదుల కార్యక్రమం, వ్యాధి నిరోధక టీకాలుకార్యక్రమం. మతాశిశుసంక్షేమం మొదలైన వాటిని తగిన ప్రణాళిక ల ద్వారా అమలు పరచి పరీక్షలు, చికిత్సలు అందించిన వాటిని ఎప్పటికప్పుడు హెచ్.ఎం. ఐ .ఎస్ పోర్టల్ లో అప్ డేట్ చేసి జిల్లా కు మంచి పేరు తేవాలని, జిల్లాలో సిబ్బంది కి ఇచ్చిన లక్ష్యాలను నూరు శాతం చేరుకొనే విదంగా పని చేయాలని, వైద్య కార్యక్రమాలు అమలులో నిర్లక్ష్యం వహించారాదనీ, అందుకు వైద్యులు, సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలన్నారు.



## ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్

**సూర్య ప్రతినిధి ఖమ్మం**

జిల్లా పర్యటనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర షెడ్యూ ల్ కులాల, షెడ్యూల్ తెగల కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యు లు రేణికుంట్ల ప్రవీణ్, రాంబాబు నాయక్ లను జిల్లా కలెక్టర్ మంగళవారం ఎన్ఎస్పీ అతిధి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసారు. పూలమొక్క, మెమోంటో అందించి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ వారికి స్వాగతం పలికారు.

## జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన అంకంపాలెం ఆశ్రమ పాఠశాల బాలికలు





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** మండల పరిధిలోని అంకంపాలెం బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినీలు జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు ఆశ్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి శారద మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ ఈనెల 11వ తేదీన మహబూబ్ నగర్ జిల్లా దువాడ గ్రామంలో జరిగిన ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి యూ 17 రెజిన్ పోటీలలో గీతా హర్షిని మొదటి స్థానంలో విజయం సాధించి గోల్డ్ మెడల్ ను సొంతం చేసుకున్నారని తెలిపారు. ఈ క్రమంలోనే ఖమ్మం సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియంలో జరిగిన అండర్ 14 బాలికల విభాగంలో వాలీబాల్ పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచిన అక్షయ ఈ నెల 17, 18, 19 తేదీలలో మెదక్ జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. జాతీయ స్థాయికి ఎంపికైన పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థినులను అభినందించిన వారిలో పిడి వెంకన్న, పీఈటి నాగమణి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలనకు విద్యార్థులు బాధ్యత వహించాలి





### మహిళలపై జరుగుతున్న దాడులను అత్యాచారాలను అరికట్టాలి గుండాల సి ఐ రవీందర్

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** డ్రగ్స్ నిర్మూలనకు విద్యార్థులు బాధ్యత వహించాలని, మహిళలపై జరుగుతున్న దాడులను అత్యాచారాలను అరికట్టే విధంగా విద్యార్థులు సహకరించాలని గుండాల సీఐ రవీందర్, ఎస్సై రాజమౌళి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీం దాదా విద్యార్థులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే షాహిద్ అధ్యక్షతన మాదకద్రవ్యాల నిర్మూలన, మహిళలపై జరుగుతున్న దాడులు, ప్రస్తుత విద్యా విధానం పై స్థానిక గురుకుల కళాశాలలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా విద్యార్థులు విలువలతో అభ్యున్నతతో కూడిన విద్యతో ముందుకెల్లాలని అన్నారు. నిషేధిత గంజాయి విద్య వ్యవస్థలో మొలకవకముందే నిర్మూలన చేసే బాధ్యత విద్యార్థుల పైన ఉందని, మాదకద్రవ్యాలు సేవించడం వల్ల మనిషి మృగంలాగా మారి మహిళలపై దాడులు అత్యాచారాలు చేస్తున్నారని అటువంటి మాదకద్రవ్యాలు విద్యార్థులు యువతలో చిగురించొద్దని అన్నారు. ప్రపంచంలోనే మహిళల్ని గౌరవించే దేశం మన దేశమని, మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడం విద్యార్థి యువతకు సామాజిక బాధ్యత అని, మహిళలని వేధించిన మాదాక ద్రవ్యాలు సేవిస్తున్నారని విద్యార్థుల దృష్టికి వస్తే తమకు తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిటిడబ్ల్యూఆర్ ఎస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు వాగబోయిన రమేష్,గడ్డం శ్రీనివాస్, బచ్చల రామయ్య, జిల్లా ఏఐఎస్ఎఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి అజీత్, ఖయ్యూమ్, నాగరాజు, హరీష్, ప్రణయ్, విక్రమ్, పవన్ కళ్యాణ్, యశ్వంత్ పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా కలెక్టరుపై దాడిని ఖండిస్తూ నిరసన తెలియజేసిన ఎమ్మార్వో ఎంపీడీవో సిబ్బంది





**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)–** వికారాబాద్ జిల్లా కలెక్టర్ పై అక్రమ దాడికి నిరసనగా అశ్వాపురం తహసీల్దార్ స్వర్ణ, ఎంపీడీవో వరప్రసాద్, ఎంపీడీవో కార్యాలయంలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ స్వర్ణ మాట్లాడుతూ రెవిన్యూ ఉద్యుగులపై అక్రమ దాడిని ఖండిస్తున్నమ్మన్నారు. ప్రజల సమస్యలపై నిరంతరం స్పందిస్తూ ప్రజలతో మమేకమయ్యే రెవిన్యూ ఉద్యుగులకు అబద్రత బావం ఏర్పడటం బాధాకర మని ఇలాంటి వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా దుండగులను కఠినంగా శిక్షించాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఎంపీడీవో సిబ్బంది ఆర్ఐ లు కాంతయ్య, లావణ్య, యుడిసిలు రాజేశ్వరరావు, నర్సింహారావు, సిబ్బంది అను,వెంగలరావు, సర్వేష్, మురళి, మల్లేష్, రాజేష్, రవి, ముత్యం,కన్నమ్మ, సతీష్, సత్యనారాయణ, రమేష్, యుడిసి పద్మావతి, సూపర్డెంట్ ఈశ్వర్, ఎంపీఓ, విజిఎస్ ఏపీవో సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మేదరి బిక్షం పార్థివ దేహానికి నివాళులు అర్పించిన శాసనసభ్యులు కోరం కనకయ్య



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) –** మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మేదరి బిక్షం మరణించిన విషయాన్ని తెలుసుకొని ఆయన పార్థివ దేహానికి ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య,ఆయనతోపాటు ఇల్లందు పట్టణ పార్టీ అధ్యక్షులు దొడ్డ డానియల్ పట్టణ నాయకులు చిల్లా శ్రీనివాస్,పట్టణ ప్రధాన కార్యదర్శి జాఫర్ మహిళా నాయకురాలు మేదరి నిర్మల పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ వార్డ్ కౌన్సిలర్ మేదరి భిక్షం మృతి చెందటం పార్టీకి ఆయన కుటుంబానికి తీరని లోటు అని కోరం కనకయ్య అన్నారు. ఆయన కుటుంబాన్ని ఓదార్చి భరోసాన్ని కల్పించారు. నివాళులర్పించిన వారిలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఈసం లక్ష్మణ్, సీనియర్ నాయకులు ఐ ఎన్ టి యు సి నాయకులు మెహబూబ్, 20వ వార్డ్ మాజీ కౌన్సిలర్ రవి నాయక్, జిల్లా కార్యదర్శి కమలాబాయి, విజయ భారతి, నిర్మల, వరలక్ష్మి, అనిత, సరస్వతి, సునీత, ఝాన్సి, సుశీల, సంగీత, ఇమామ్, ఈశ్వర్, తదితరులు ఉన్నారు.

## హమాలీల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తాం

### డీసీఎం ఎస్ చైర్మన్ కొత్వాల



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)–** పాల్వంచలో పనిచేసే హమాలీ కార్మికుల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తామని డీసీఎం ఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ఐ ఎన్ టీ యూసీ హమాలీ సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు. స్థానిక వర్తక సంఘం భవనంలో సోమవారం రాత్రి జరిగిన సమావేశంలో కొత్వాల మాట్లాడుతూ హమాలీలు వినియోగదారులతో, వ్యాపారస్తులతో సఖ్యతతో ఉండి, వారికి సహకరించాలన్నారు. హమాలీ సంఘ పరమైన సమస్యలే కాకుండా, వారి వ్యక్తిగత సమస్యల పరిష్కారానికై కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహీపతి రామలింగం, ఎస్వీఆర్కే ఆచార్యులు, మాలోత్ కోటి, ధర్మసోత్ ఉపేందర్, హమాలీ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌పై దాడిని నిరసిస్తూ రెవెన్యూ అధికారుల నిరసన



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్ పై జరిగిన దాడి ని నిరసిస్తూ మంగళవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు రెవెన్యూ అధికారులు, సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కలెక్టర్ పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుండాల తాసిల్దార్ ఇమ్మానియేల్, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో పంచాయితీ కార్మికుడు మృతి

### చెట్ల కొమ్మలను తొలగిస్తుండగా ఘటన





**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని చింతల తండా గ్రామ పంచాయితీలో భూక్యా తరుణ్ అనే పంచాయతీ కార్మికుడు విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. ఉదయం సుమారు 10 గంటల ప్రాంతంలో పారిశుద్ధ్య పనులలో భాగంగా చెట్ల కొమ్మలను తొలగిస్తున్న క్రమంలో కొమ్మలు 11 కె.వి విద్యుత్ తీగలపై పడి విద్యుత్ ఘాతం సంభవించినట్లు సమాచారం.తరుణ్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. తరుణ్ 2021 నుంచి చింతల తండా పంచాయతీలో మల్టీ పర్పస్ వర్కర్ గా విధులు నిర్వహిస్తున్నాడని అధికారులు తెలిపారు. 6 నెలల క్రితం మృతినికి వివాహం జరిగింది. తరుణ్ విద్యుత్ షాక్ తగిలి మరణించడంతొ చింతలతండా లో విషాద ఛాయలు అలముకున్నాయి.

## కోయగూడెం ఉపరితల గనినీ సందర్శించిన కోల్ కంట్రోల్ అధికారులు




**టేకులపల్లి. సూర్య (మేజర్ న్యూస్) -** టేకులపల్లి మండలంలోని సింగరేణి కోయగూడెం ఉపరితల గనిని మంగళవారం కోల్ కంట్రోల్ అధికారులు సందర్శించారు. కోయగూడెం ఉపరితల గనిని సందర్శించిన వారిలో కోల్ కంట్రోల్ అధికారులు, కొత్తగూడెం రీజియన్ అధికారులు డి.వి. సుబ్రహ్మణ్యం, సతీష్ బాజ్బీయే, కింగ్షుక్ ముఖర్జీ పర్యటించారు. ఈ సందర్భంగా వారు కే ఓసి లో మూతబడిన గని కార్యకలాపాల పురోగతిని తనిఖీ చేసి తగు సలహాలు సూచనలు అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిజిఎం ఫారెస్ట్ ఆదినారాయణ, ప్రాజెక్ట్ అధికారి గోవిందరావు, మేనేజర్ సౌరబ్ సుమన్, ఎన్విరాన్మెంట్ అధికారి ధనుంజయ రెడ్డి, ఏరియా అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్ )-** మండలంలోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలుర ఆశ్రమ పాఠశాల, కోయగూడెం ఆశ్రమ పాఠశాలల్లో సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరాలు నిర్వహించారు. పిల్లలను పరీక్షించి అవసరమైన వారికి అక్కడే చికిత్సను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చలికాలంలో వచ్చే వ్యాధులైన జలుబు, ఫ్లూ దగ్గు, సైనసైటిస్, బ్రాంకైటిస్, ఆస్తమా వంటి వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సీజన్లో శ్వాసకు సంబంధించిన వ్యాధులు ఎక్కువగా రకరకాల వైరస్ బ్యాక్టీరియాల వల్ల వస్తాయని ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు ఒకరి నుంచి ఒకరికి వ్యాపించడానికి ఈ చలికాలం చాలా అనుకూలంగా ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ఫ్లూ జలుబు ఉన్న పిల్లలు కచ్చితంగా మాస్కు ధరించాలని, చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలని కూల్ డ్రింక్స్ చల్లటి నీరు చల్లటి పదార్థాలు తీపి పదార్థాలు వాడకపోవడం మంచిదని అదేవిధంగా ఈ చలికాలంలో ఘాటైన సెంటు వాసనలు కూడా చాలామందికి అలర్జీ కలిగించి తీవ్రమైన శ్వాస సమస్యలు కలుగజేస్తాయని సెంటు వాడొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్, అమర్ సింగ్, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, సూపర్వైజర్ నాగు బండి వెంకటేశ్వర్లు, స్టాఫ్ నర్స్ రేష్మ, ఏఎన్ఎంలు రమా కుమారి, సులోచన, వెంకటరమణ, సునీత, పాల్గొన్నారు.

## తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడిగా దుగారపు వీరభద్రం



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకున్నారని దుగారపు వీరభద్రం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య వట్టం ఉపేందర్, రాష్ట్ర, అధ్యక్షులు జిల్లా కమిటీ అధ్యక్షులుగా, ఏకగ్రీవంగా ఎన్నిక చేశారని తెలిపారు. జిల్లా కమిటీ సభ్యులను 21 మందిని ఎన్నిక చేశారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి సమస్యల పైన చర్చించి అన్ని మండల కేంద్రాలు జిల్లా కేంద్రాలలో డిసెంబర్ లో 20 తేదీ వరకు రాష్ట్ర మహాసభను ఏర్పాటు చేయాలని రాష్ట్ర కమిటీ తెలిపారని అన్నారు.

# ఐ టి సి బంధన్ సంస్త లబ్ధిదారులకు చేయూత




**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని మొండికుంట గ్రామములో ఐ టి సి బంధన్ సంస్థ కార్యాలయం లో ఐ టి సి బంధన్ సంస్థ నుండి లబ్ధి పొందిన నిరుపేద ఒంటరి మహిళలు ఏ విధంగా వ్యాపారంలో అభివృద్ధి చెందారు వారి వారి మాటలతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధి పొందిన మహిళలు మాట్లాడుతూ ఐటీసీ బంధన్ సంస్థకు ముందుగా కృతజ్ఞత తెలియజేశారు. తమకు వెన్నంటే ఉంటూ జీవన ఉపాధి కొరకు వారి సంస్థ నుండి ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా తమ కుటుంబానికి చేదుడు వాదుడుగా ఉంటూ వ్యాపారంకి వారి సొంత డబ్బులతో వ్యాపారం ఎలా చేయాలి అని మేలుకో వాలు నేర్పించి ఎవరికి ఏ వ్యాపారం కావాలో అడిగి తెలుసుకుని మాకు నచ్చిన వ్యాపారాన్ని వారి సంస్థ నుండి మాకు వ్యాపారం కి అయ్యే ఖర్చులు సంస్థ నుండి వస్తువులు ద్వారా ఇప్పించడం జరిగింది. అదేవిధంగా ప్రతి వారం మా ఇంటి వద్దకు వచ్చి వ్యాపారం మేలుకోవలు మాకు తెలియజేశారు. మాకు వచ్చిన లాభాన్ని దాచుకోవడానికి గ్రామాలలో ఉన్న పోస్టల్ డిపార్ట్మెంట్లో ఎకౌంటు ఓపెన్ చేపించి పోస్టల్ డిపార్ట్మెంట్ వారితో మాట్లాడి తమకు ఎకౌంటు బుక్కులు ఇప్పించారు. ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించారు. మేము మా పిల్లలను చదివించుకునే విధంగా మా వ్యాపారం ఎంతో తోడుగా ఉన్నది అదేవిధంగా మా తల్లిదండ్రులు అన్నదమ్ములు ప్రాణ స్నేహితుల కంటే మిన్నగా ఐటిసి బంధన సంస్థ వారికి జీవితాంతం మేము రుణపడి ఉంటామని ఆ సంస్థకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగాముఖ్య అతిథిగా అశ్వాపురం ఎంపీడీవో వరప్రసాద్, మాజీ ఎంపీటీసీ కమటం నరేష్, అగ్రికల్చర్ యంఏఓ, పోస్టల్ శాఖ వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఐటిసి బంధన్ సంస్థ వారు ఇంతటి మంచి కార్యక్రమాన్ని 2015 నుండి అశ్వాపురం మండలంలోని చుట్టూ ప్రక్కన గ్రామాలలో సుమారు 1000 మంది నిరుపేద ఒంటరి, వితంతు మహిళలకు ధైర్యం కల్పిస్తూ వారి జీవన ఉపాధికి ఆర్థికంగా సహాయం చేస్తున్న ఆ సంస్థవారు ప్రతి వారం లబ్ధిదారుల వద్దకు వెళ్లి వారు చేస్తున్న వృత్తి, కుట్టు మిషన్లు కిరాణా షాపు, కూరగాయలు, ఫ్యాన్సీ ,వివిధ రకాల షాపులను వారే స్వతహాగా వారి కాళ్లపై వారు నిలబడే విధంగా ఒక్కొక్క లబ్ధిదారులకు రూ 12,500ల చొప్పున రుణ సౌకర్యం కల్పించారు. ఈ సంస్థ అంచలంచెలుగా మరి ఎంతో ముందుకు నడవాలని నిరుపేద ఒంటరి వితంతు మహిళలకు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఇలాంటి సహాయం అందించాలని ఆ సంస్థను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వరప్రసాద్, అగ్రికల్చర్ యంఏఓశంతన్,మాజీ ఎంపీటీసీ కమటం నరేష్ ,పోస్టల్ శాఖ వారు జగన్ , శ్రీలక్ష్మి, మేఘన, పూజిత,లబ్ధిదారులు బంధన్ సంస్థ నిర్వాహకులు వెంకటేష్, వేణుబాబు, చిన్నబాబు, తదితరులు పాల్గొన్నారు.

# తరుణ్ కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలి

### టియుసిఐ డిమాండ్



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** కరెంట్ షాక్ తగిలి ప్రమాదంలో చనిపోయిన జూలూరుపాడు మండలం చింతల్ తండా గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ తరుణ్ కుటుంబానికి 25 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, ఆర్ మధుసూదన్ రెడ్డి, షేక్ యాకుబ్ షావలి డిమాండ్ చేశారు. మంగళవారం వారు మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం మూలంగా మల్టీపర్పస్ వర్కర్లకు ఇష్టం వచ్చిన విధంగా పనులు చెప్పటం మూలంగా, కరెంటు స్తంభానికి బల్బును అమర్చే సమయంలో చెట్టుకొమ్మను నరుకుతూ కరెంట్ షాక్ తగలడంతో ప్రమాదవశాత్తు తరుణ్ చనిపోయాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంలో చనిపోయిన తరుణ్ కుటుంబానికి గ్రామపంచాయతీ వర్కర్స్ కి చెల్లిస్తున్న రూ10 లక్షల ఇన్సూరెన్స్ తో పాటు రూ 25 లక్షలను రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్గ్రేషియా చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగాన్ని ఇవ్వాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల పట్ల మొండి వైఖరితో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు మేలు చేసేందుకు కృషి చేయకుండా నిమ్మకు నేరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. తక్షణమే చనిపోయిన గ్రామపంచాయతీ కార్మికుడు బానోత్ తరుణ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోకపోతే ఆందోళన చేపడుతామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రమాదానికి కారుకులైన అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## గోపాలమిత్ర కేంద్రం లో ఉచిత పశువైద్య శిబిరం ఏర్పాటు



**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్)-** ఉమ్మడి ఖమ్మం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో దమ్మపేట మండలం అప్పారావుపేట గ్రామపంచాయతీ గోపాలమిత్ర కేంద్రం లో ఉచిత పశువైద్య శిబిరాన్ని మండల పశువైద్య అధికారిణి డాక్టర్ తేజ రాణి ఆదువార్యంలో నిర్వహించారు. ఈ శిబిరంలో పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలకు కృత్రిమ గర్భధారణ, సీజనల్ వ్యాధులు గురించి వివరించి, 38 పశువులకు గర్భకోశ వ్యాధికి సంబంధించి ఉచిత చికిత్స అందించారు. 8పశువులకు కృత్రిమ గర్భధారణ,16 పశువులకు చూడి పరీక్షలు,18 దూడలకు నట్టల నివారణ మందులు అందించారు. ఈ కార్యక్రమానికి పశుగణాభివృద్ధి సంస్థ సో క్లస్టర్ సూపర్వైజర్ ఆర్ , చెన్నారావు, దమ్మపేట మండల వెటర్నరీ అసిస్టెంట్ ఎస్కే షరీఫ్, గోపాల్ మిత్రులు టీ జక్రయ్య, జి .కృష్ణమూర్తి ఎస్ శ్రీను. ఓఎస్ గాంధీ పాల్గొన్నారు.

## కేటిసీలో టార్పాలిన్ వర్కర్లకు కూలి రేటు పెంపు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** టేకులపల్లి మండలంలోని కోయగూడెం ఉపరితల గనిలో లారీలలో బొగ్గు లోడింగ్ చేసిన తర్వాత టార్పాలిన్ కప్పే వర్కర్ల కూలి రేట్లు పెంచినట్లు వర్కర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య లారీ ఓనర్స్ తో చర్చలు జరిపి వర్కర్ల కూలీలట్లు పెంచేందుకు కృషి చేశారని తెలిపారు. లారీని బట్టి రూ 100 లు పెంచారని, టిప్పర్లకు టార్పాలిన్ కట్టినందుకు రోజుకి రూ 20 లు పెంచారని వర్కర్స్ అన్ తెలిపారు. ముఠా వర్కర్లు చింతా రాంబాబు, రామయ్య, భద్రయ్య, రాజేందర్, లక్ష్మణస్వామి, వీరస్వామి, పూనెం బుచ్చయ్య , లారీ ఓనర్స్ పాల్గొన్నారు.

# మహిళా జీఎంకు అవమానం

**ఎస్సీ, ఎస్టీ లైసెన్ సెల్ కార్యాలయ ప్రారంభోత్సవంలో నిలబడే ఉన్న జీఎం కవిత నాయుడు**

**కనీసం మహిళ అని గౌరవం లేకుండా నిలబెట్టే ఉంచిన వైనం**



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** ఎస్సీ ఎస్టీ కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు సింగరేణి ఆధ్వర్యంలో సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఎస్సీ,ఎస్టి లైసెన్ సెల్ ను ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తో పాటు ఇతర కమిటీ సభ్యులు హాజరయ్యారు. ప్రారంభోత్సవం అనంతరం పలువురు వక్తలు ప్రసంగించారు. ఆ సమయంలో సింగరేణి జిఎం పర్సనల్ (ఐ ఆర్ ,పిఆర్) కవితా నాయుడు అక్కడే ఉన్నారు. సమావేశంలో ఉన్న ఏకైక మహిళ అధికారిణి జిఎం కవితా నాయుడు సమావేశం జరిగినంత సేపు నిలబడే ఉన్నారు. సింగరేణిలో అత్యంత ప్రాధాన్యత కలిగిన పర్సనల్ (ఐఆర్ ,పిఎం) విభాగానికి జీఎం అయిన మహిళను కనీసం కూర్చోమని కూడా ఎవరు కోరకపోవడంతో సింగరేణి మహిళా ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆమె అధికారి అనే సంగతి అటు ఉంచితే,కనీసం సమావేశంలో ఉన్న ఏకైక మహిళ అనే గౌరవం కూడా ఇవ్వకపోవడం, అంత మంది పురుషుల మధ్య సమావేశం పూర్తయ్యే వరకు ఆమె నిల్చొనే ఉండటం అంటే తనని అవమానించినట్టే అని పలువురు చర్చించుకుంటున్నారు.

# కలెక్టర్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**నిరసన తెలియజేసిన పినపాక తహశీల్దార్ కార్యాలయం అధికారులు**




**పినపాక, సూర్య (మేజర్ న్యూస్)–** వికారాబాద్ జిల్లా,దుద్యాల మండలం ,లగచర్ల గ్రామంలో ఔషద పరిశ్రమల ఏర్పాటుకు స్థలసేకరణ నిమిత్తం వెళ్ళిన ఆ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పై లగచర్ల గ్రామస్తులు దాడి చేయడం బాధాకరమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని పినపాక తహశీల్దార్ కార్యాలయం అధికారులు, సిబ్బంది అన్నారు.ఈ దాడికి నిరసనగా మంగళవారం పినపాక మండల తహశీల్దార్ కార్యాలయ ఉద్యోగులంతా నల్లబ్యాడ్జీలు ధరించి విధులలో పాల్గొన్నారు. ఈ నిరసనలో తహశీల్దార్ అద్దంకి నరేష్, డిప్యూటీ తహశీల్దార్ సమ్మయ్య, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమేష్, సీనియర్ అసిస్టెంట్ రమేష్,సర్వేయర్ నరేష్, సురేష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వాసవి దేవాలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు

**నేడు కార్తీక అన్నసమారాధన**



**అశ్వారావుపేట సూర్య, (మేజర్న్యూస్)–** స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో కార్తీకమాసం ఏకాదశి పురష్కరించుకొని మంగళవారం శ్రీ రమా సత్యనారాయణ స్వామి వ్రతాలను ఘనంగా నిర్వహించారు. దేవస్థాన ప్రాంగణంలో పలువురు దంపతులు పాల్గొని వ్రత కార్యక్రమాన్ని జరిపారు. పురోహితులు మంత్రోక్షారణ మధ్య ఆలయ ప్రాంగణంలో భక్తి శ్రద్ధలతో శ్రీ రమా సత్యనారాయణ స్వామి వ్రతాలను పలువురు దంపతులు నిర్వహించుకున్నారు. దేవస్థాన కమిటి ఆధ్వర్యంలో వ్రత క్రతువులో పాల్గొన్న భక్తులు పూజలు చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఇదిలా ఉండగా నేడు అనగా బుధవారం వాసవి దేవాలయంలో కార్తీక అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించనున్నట్లు దేవస్థాన కమిటి సభ్యులు తెలిపారు.

# మహిళకు ఆర్థిక సాయం అందించిన పర్రె శ్రీనివాస్ శ్రీనివాస్



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** మున్సిపల్ పరిధిలోని 7వ వార్డులో నివాసముంటున్న బానోత్ ఝాన్సీ కడుపులో గడ్డ కావడం వల్ల మంగళవారం ఖమ్మం శ్రీ సాయి మారుతీ వైద్యశాలలో ఆపరేషన్ జరుగగా 7వ వార్డు మాజీ కౌన్సిలర్ పర్రె స్వర్ణలత–శ్రీనివాస్ దంపతులు వైద్యశాలకు వెళ్లి రూ. 3 వేల ఆర్థిక సాయంతో పాటు పండ్లు, పాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద కుటుంబానికి చెందిన బానోత్ ఝాన్సీకి కడుపులో గడ్డ ఉండడం వల్ల 4 నెలలుగా ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. కుటుంబసభ్యులు ఝాన్సీని ఖమ్మంలోని శ్రీ సాయి మారుతి హాస్పిటల్ కు తరలించి ఆపరేషన్ చేయించడం జరిగిందన్నారు. ఝాన్సీ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ప్రతి ఒక్కరూ వారికి తోచిన సాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుటుంబసభ్యులు చుట్టకుల ఉషా, వెంకటేశ్వర్లు, సాయి, హాని, క్రాంతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నందమూరినగర్ దేవాలయంలో కార్తీక అన్నసమారాధన



**వీరాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు**

**అశ్వారావుపేట సూర్య, (మేజర్న్యూస్)–** స్థానిక జంగారెడ్డిగూడెం రోడ్‌లోని నందమూరినగర్‌లో వేంచేసి ఉన్న వీరాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం కార్తీక అన్న సమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి తెల్లవారుజాము నుండి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణలు నిర్వహించారు. పలు రకాల పండ్లతో



స్వామివారికి అభిషేకం చేశారు. అదే విధంగా చామంతి పూలతో సహస్రనామార్చనలు జరిపారు. అనంతరం స్వామివారి సన్నిధిలో భక్తులకు కార్తీక అన్న సమారాధన నిర్వహించగా చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. నిర్వాహకులు భక్తులు ఇబ్బందులు పడకుండా తగు ఏర్పాట్లు చేశారు.

# వృద్ధుల రక్షణకు ప్రత్యేక చట్టాలు

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి**




**భద్రాచలం,సూర్య (మేజర్ న్యూస్)–** వృద్ధుల సంరక్షణకు ప్రత్యేక చట్టాలు ఉన్నాయని న్యాయమూర్తి జి.భానుమతి అన్నారు. మంగళవారం మానవసేవ వాలంటరీ ఆర్గనైజేషన్, కూనవరం రోడ్డు, భద్రాచలం లో జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి అన్నారు. తల్లిదండ్రులను పోషించాల్సిన బాధ్యత వారి పిల్లలదేనన్నారు. నిరాధారణకు గురైన వారు సీనియర్ సిటిజన్స్ యాక్ట్ ప్రకారం ఆర్డిఓ కోర్టులో దరఖాస్తు చేస్తే సమస్యను పరిష్కరిస్తారన్నారు. సీనియర్ సిటిజన్స్ ఒంటరితనాన్ని జయించి మానసిక దృఢత్వాన్ని కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి వృద్ధాశ్రమాన్ని సందర్శించి అక్కడి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం అనంతరం న్యాయమూర్తి మూగ చెవిటి పిల్లల పాఠశాల అయిన స్పెషల్ బాలవికాసం స్కూల్, కూనవరం రోడ్డు, భద్రాచలంలో న్యాయ అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. వారికి అందుతున్న సౌకర్యాలను గురించి న్యాయమూర్తి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది మెందు రాజమల్లు, సరోజినీ, రఫీ, ప్రిన్సిపల్ కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఇంకుడు గుంతల పేరుతో నిధులు దుర్వినియోగమా!






**కార్మికవాడల్లో ఇంకుడు గుంతలు ఎందుకు?**

**రుద్రంపూర్ కార్మిక వాడలో ఇంకుడు గుంతల నిర్మాణాలు**

**కొత్తగూడెం సింగరేణి సూర్య (మేజర్ న్యూస్ )–** ప్రభుత్వ రంగ సంస్థ అయినా సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని రుద్రపూర్ కార్మిక వాడల్లో ఇంకుడు గుంట్ల పేరుతో యాజమాన్యం లక్షల రూపాయలు దుర్వినియోగానికి పాల్పడిందని సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. యాజమాన్యం చేపట్టిన ఇలాంటి ఇంకుడు గుంట్ల నిర్మాణాలతో రాజుల సొమ్ము రాళ్ళ పాలన చందంగా ఉంది. కార్మిక వర్గం కష్టపడి బొగ్గు ఉత్పత్తి చేసి సంస్థకు లాభాలు తే చ్చిపెడుతుంటే ఏలాంటి ఉపయోగం లేని పనులు నిర్మిస్తూ సమస్త కు సంబంధించిన నిధుల దుర్వినియోగానికి పాల్పడుతుందని విమర్శలు వినిపిస్తున్నాయి. రుద్రంపూర్ కార్మిక వాడలో యాజమాన్యం సుమారు 20 వరకు ఇంకుడు గుంతలు నిర్మాణాలు చేపట్టింది. సదరు ఇంకుడు గుంతలు నిర్మాణాలు చేపట్టిన కాంట్రాక్టర్ నాణ్యతకు తిలోది కాలు ఇచ్చారని కార్మిక వర్గం విమర్శిస్తూన్నారు. వీధుల్లో ఇంకుడు గుంటలు నిర్మాణాల ఆలోచన ఎవరిదో ఏమో కానీ సమస్యకు సంబంధించి నిధులు దుర్వినియోగం అయ్యాయని సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. వర్షాకాలంలో వీధుల్లో నీళ్లు చేరకుండా కాలవలనుంచి వచ్చి ఆ ఇంకుడు గుంటలో నిలవచేసేందుకు ఈ నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది. ఇప్పుడు కుంట నిర్మాణ పనులు చూసి కార్మిక కుటుంబాల సభ్యులు నాణ్యతలేని పనులు ఎందుకు అని ప్రశ్నిస్తున్నారు. ఒక్కొక్క ఇంకుడు గుంతకు సుమారు రూ 20 లక్షల వవ్యయం చేసి నిర్మాణ పనులు చేపట్టారు. లక్షల రూపాయలు నిధులతో నిర్మాణం చేసిన సదరు ఇంకుడు గుంతల్లోకి నీరు చేరకుండా తిరిగి రోడ్లపైనే ప్రవహిస్తున్నాయని కార్మికుల కుటుంబ సభ్యులు సూర్యప్రతినిధితో చెప్పి వాపోయారు. ఏది ఏమైనా సింగరేణి నిధులను యాజమాన్యం దుర్వినియోగం చేసిందని ఇలాంటి ఎందుకు పనికిరాని పనులు చేపట్టడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం





**వేంసూరు సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలో మర్లపాడు సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొను గోలు కేంద్రాన్ని సత్తుపల్లి వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కాసర చంద్రశేఖర్ రెడ్డి మహమ్మద్ పైజుద్దీన్ బొమ్మన వెంకటేశ్వరరావు పుచ్చకాయల సోమిరెడ్డి రాఘవరెడ్డి గరికిపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన బాలల దినోత్సవం పోటీలు





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

బాలల దినోత్సవం సందర్భంగా భక్తరామదాసు సర్వీస్ సోసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలు విజయవంతమైయ్యాయి. స్థానిక వాసవి భవన్ లో మంగళవారం నిర్వహించిన పోటీలకు మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు విద్యార్థులు హాజర య్యారు.సోసైటీ వారు నిర్వహించిన ఆటా, పాటల పోటీలలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం విజేతలకు మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు చేతుల మీదుగా బహువ ంతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...ఇలాంటి పోటీల ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక శక్తి ని పెంపొందించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు.చిన్నారులకు జాతీయ నాయకుల చరిత్ర ను తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భక్తరామదాసు సర్వీస్ సోసైటీ ప్రతినిధులు,ఆయా పాఠశాలల ప్రదానోపాద్యాయులు. ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# మండల వ్యవసాయ అధికారిగా 'పసునూరి'



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

మండల నూతన వ్యవసాయ శాఖ అధికారిగా పసునూరి వినయ్ కుమార్ మంగళ వారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో భాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు ఇక్కడ మండల వ్యవసాయ శాఖ అధికారిగా పనిచేసిన కొండూరి విజయభాస్కర్ రెడ్డి బదిలీపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు బదిలీ పై వెళ్లారు. మండల వ్యవసాయ శాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన వినయ్ కుమార్ మాట్లాడుతూ ఎల్లప్పుడు రైతులకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రభుత్వం ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలు రైతులకు అందే విధంగా తోడ్పాటున అందిస్తాననితెలిపారు. నూతన ఎంఎఓ వినయ్ కుమార్ ను వ్యవసాయ విస్తరణ అధికారులు నాగినేని నాగసాయి, బంధం త్రివేణి, గోగుల హరికృష్ణ, బంధం రజిత, పండగ అనూష, షేక్ హుస్సేన్ సాహెబ్ లు స్వాగతించారు.

# భవిష్యత్ కమ్యూనిస్టులదే... పోరాటాలకు సిద్దంగా ఉండండి

**-సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

**-ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ విఫలం**

**-సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి**

**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**





కేంద్ర ప్రభుత్వాం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల దేశంలో పేదరికం పెరుగుతోందని, మోడీ ప్రభుత్వ హయాంలో దేశంలోని సంపద కొద్ది మంది చేతుల్లోనే కేంద్రీకృతం అవుతుందని అన్నారు. మానవాభివృద్ధి సూచీలో భారతదేశం స్థానం నానాటికి పడిపోతుందని, భవిషత్ కాలం కమ్యూనిస్టుల ేదని, పోరాటాలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని సిపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం సిపిఎం వైరా పట్టణ 15వ మహాసభను స్థానిక కామిసెట్టి కళ్యాణ మంటపం నందు బందేల ఫౌల్ నగర్, చిత్తారు నాగమ్మ ప్రాంగణంలో చింతనిప్పు చలపతిరావు, బొంతు సమత, గుడిమెట్ల మోహన్ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బోడేపూడి వెంకటేశ ్వరరావు భవనం వద్ద నుంచి కామిసెట్టి కళ్యాణ మంటపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకులు కొత్తా సీతారామయ్య జెండా ఆవిష్కరణ చేశారు. అమరవీరులకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రారంభ ఉపన్యాసం చేస్తూ అమెరికా ప్రయోజనం కోసం చైనా వ్యతిరేక వైఖరీని మోడీ ప్రభుత్వం అనుసరిస్తోందన్నారు. మోడీ చెబుతున్నట్టుగా అభివృద్ధి రేటు బాగా ఉంటే మానవాభివృద్ధి ఎందుకు జరగట్లేదని ప్రశ్నించారు. మోడీకి ముందు ఆకలి సూచీలో ప్రపంచంలోనే 127 దేశాల్లో 55 స్థానాల్లో ఉన్న దేశం ఇప్పుడు 105వ స్థానానికి ఎందుకు పడిపోయిందని ప్రశ్నించారు. భారతదేశంలో సంపదతో పాటు పేదరికం కూడా పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సంపదనంతా ప్రధాని నరేంద్ర మోడీ కొద్ది మంది చేతుల్లో పెడుతున్నారని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని లేకుండా చేసి, రాజ్యాంగ హక్కులను హరించి మనవాదమును ముందుకు తీసుకొచ్చే మోడీ ప్రభుత్వ చర్యలను ఖండించాలని పిలుపునిచ్చారు. దేశంలో పేద ప్రజలకు, అట్టడుగు వర్గాలకు, దళితులకు, గిరిజనులకు అండగా నిలిచింది ఎర్రజెండా మాత్రమేనన్నారు. దేశంలో బీజేపీ మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి మత విద్వేషాలు రెచ్చగొడుతుందని విమర్శించారు. మోడీ పాలనలో మైనార్టీలపై, దళితులపై దాడులు, అత్యాచారాలు పెరిగాయని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ధర్నా చౌక్లు ఎత్తివేసిం దని, యూనియన్లు వద్దని చులకనగా మాట్లాడారని, అధికారం కోల్పోయి ేసరికి ధర్నాలు, యూనియన్లు గుర్తుకువచ్చాయని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకుల అహంకారంతోనే ఓటమి పాలైందని, బీఆర్ఎస్ మీద వ్యతిరేకతతోనే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పచ్చి అబద్ధాలు ఆడుతూ ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. సీతారామ ప్రాజెక్ట్ పంపులు ప్రారంభించి ప్రాజెక్టు ప్రారంభించినట్లు పత్రికల్లో వార్తలు రాయించుకోవడం సిగ్గుచేటన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ విధానాల వల్ల రాష్ట్రంలో బిజెపి బలపడుతోందని తెలిపారు. ప్రపంచ దేశాలు కమ్యూనిస్టుల వైపు చూస్తున్నాయని అందులో భాగంగానే శ్రీలంకలో నూతనంగా కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వం ఏర్పడిందని తెలిపారు. జర్మనీ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కమ్యూనిస్టులు అత్యధిక సీట్లు గెలుచుకున్నట్లు తెలిపారు. ఈ దేశంలో కమ్యూనిస్టులకు చరిత్ర ఉందని, ప్రజల కోసం పోరాడిన చరిత్ర కమ్యూనిస్టులదేనన్నారు. భవిష్యత్తులో ఎర్రజెండా ఆధ్వర్యంలో ఉద్యమాలు, పోరాటాలు చేస్తామని ప్రజలు సిద్ధంగా ఉండాలని, పోరాటాలను ఆదరించించాలని, కలిసిరావాలని కోరారు.

**ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ విఫలం, సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి**

సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మినహా మరే పథకం సక్రమంగా అమలు కావడం లేదని చెప్పారు. ఆరు గ్యారెంటీలలో ఆసరా పింఛన్లు, ఆడపడుచులకు రూ.2,500 భృతి, రైతు భరోసా, రైతు రుణమాఫీ తదితర పథకాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరీతో వ్యవహరిస్తుందని చెప్పారు. బీఆర్ఎస్ అణచివేత ధోరణితో అధికారాన్ని కోల్పోయిందని, హామీల అమలులో కాంగ్రెస్ నిర్లక్ష్యం వహిస్తే బీఆర్ఎస్ కు పట్టినగతే కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. హామీల అమలులో నిర్లక్ష్యంపై పోరాటాలే శరణ్యమని ప్రజానీకం భావిస్తున్న తరుణంలో కమ్యూనిస్టు పార్టీలు మరింత కీలకంగా వ్యవహరించాలని సూచించారు. దోపిడీ, అసమానతలు లేని నవ సమాజ నిర్మాణమే కమ్యూనిస్టుల లక్ష్యమన్నారు. అనంతరం 16 మంది కమిటీ సభ్యులతో వైరా పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. వైరా పట్టణ కార్యదర్శిగా చింతనిప్పు చలపతిరావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్, మెరుగు సత్యనారాయణ, తాళ్ళపల్లి కృష్ణ, పారుపల్లి ఝాన్సీ, కొండబోయిన నాగేశ్వరరావు, వైరా రూరల్, కొణిజర్ల, కారేపల్లి మండలాల కార్యదర్శులు తోట నాగేశ్వరరావు, చరుకుమల్లి కుటుంబరావు, కే.నరెంద్ర, సీనియర్ నాయకులు పారుపల్లి చంద్రశేఖర్ బాబు, మల్లెంపాటి వీరభద్రరావు, మాజీ వైరా పట్టణ కార్యదర్శులు బోడేపూడి వీరభద్రం, వడ్లమూడి వెంకటరావు, మచ్చా మణి మల్లెంపాటి రామారావు,బోడపట్ల రవీంద్ర,కురుగుంట్ల శ్రీనివాసరావు మందడపు రామారావు, వాసిరెడ్డి విద్యాసాగర్, కొంగర సుధాకర్ పైడిపల్లి సాంబశివరావు, మైకెల్,తదితరులు పాల్గొన్నారు.

# హామీలతో ప్రజలను మోసగిస్తున్న పాలకులు

## -విశ్వనాధపల్లిలో సీపీఐ సభ్యత్వ నమోదు



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్12)అధికారం కోసం బూర్జువా పాలకులు ఇబ్బడి ముబ్బడిగా హామీలతో ప్రజలను మోసగిస్తున్నారని సీపీఐ వైరా డివిజన్ కార్యదర్శి యర్రా బాబు, మహిళ సమాఖ్య రాష్ట్ర నాయకురాలు ఏపూరి లతాదేవి లు విమర్శించారు.కారేపల్లి మండలంలో విశ్వనాధపల్లి లో సీపీఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంగళవారం వారు ప్రారంభించారు. కార్యకర్తలతో సభ్యత్వాన్ని చేర్పించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఉచితాలకు ఎగబడినంతకాలం బూర్జువా పార్టీలు తమ అధికార పబ్బం గడుపుకోవటానికి ఉచిత హామీ ఎన్నో ఇచ్చి తర్వాత విస్మరిస్తారన్నారు. ప్రజలను మోసగించటంతో బీఆర్ఎస్ అధికారంకు దూరమైందని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే గత పాలకులకు పట్టిగతే పడుతుందన్నారు.కమ్యూనిస్టులతోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. చట్ట సభలలో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం పేరగాల్సిన అవసరం ఉందన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ నాయకులు వడ్డే వెంకటయ్య,పుచ్చకాయల శ్రీనివసరావు, బమ్మల కృష్ణమూర్తి,ఎస్కె.రంజాన్, ధనమ్మ కిన్నెర ముత్తయ్య,పురం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వందేళ్ల సుదీర్ఘ పోరాట చరిత్ర సీపీఐ పార్టీది

– సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): అనునిత్యం ప్రజా, కార్మిక, కర్షక సమస్యల పరిష్కారానికి పోరాడిన సిపిఐకి వందేళ్ల సుదీర్ఘ పోరాట చరిత్రను కలిగి ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు. మండలంలోని రావల్లి గ్రామంలో సిపిఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రైతాంగ సాయుధపోరాట యోధులు నల్లమల్ల సత్యనారాయణ, చింతపట్ల గోపయ్యలు సిపిఐ అభివృద్ధి కోసం కీలక భూమిక పోషించరన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులను ఈ దేశం నుండి తరిమిసేందుకు సాగిన స్వాతంత్ర సమరశీల పోరాటంలో సిపిఐ అశేష త్యాగాలను చేసిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నడిపించి 4 వేల గ్రామాలకు పైగా విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూములను పేదలకు పంచిన ఘనత ఒక్క సిపిఐకే దక్కిందని అన్నారు. వందేళ్ల సిపిఐ సుదీర్ఘ పోరాటాలలో అనేక హక్కులను, చట్టాలను సాధించిందని అన్నారు. సిపిఐ 100 యేళ్ల పోరాట చరిత్రను ఇంటి ఇంటికి తెలిసేలా ప్రచార కార్యక్రమాలను చేయాలని సిపిఐ శ్రేణులకు సూచించారు. 2025 సభ్యత్వం చేర్పింపు, పునరుద్దరణ లక్ష్యాలను పూర్తి చేసి గ్రామస్థాయి నుండి మండల స్థాయి, ప్రజా సంఘాల మహాసభలను నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, జిల్లా సమితి సభ్యులు ఏనుగు గాంధీ, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి ఏనుగు రామకృష్ణ, మండల నాయకులు ఏనుగు రవికుమార్, కొంగర రామారావు, ఏనుగు వేణు, మదుపల్లి నరేష్, ఏనుగు జయప్రద, ఏనుగు ప్రవీణ, ఉపేందరావు, తోట అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమునగాలలో మాలల ఆత్మీయ సమ్మేళనం



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్ ).. మండలం పెద్ద మునగాల గ్రామంలో మంగళవారం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మాల మహానాడు ఆధ్వర్యంలో మాలల ఆత్మీయ సమ్మేళనాన్ని మంగళవారం నిర్వహించారు. సమ్మేళనానికి సీనియర్ ప్రముఖ జర్నలిస్ట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ముఖ్య సలహాదారులు మోటపోతుల .బాబురావు అధ్యక్షత జరిగిన సభా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి వైస్ చైర్మన్ పల్లా రాజశేఖర్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రయ్య లు పాల్గొని మాట్లాడారు.ఈనెల 15న ఖమ్మం పట్టణంలోని ఈ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో మాల మాల ఉపకులాల ప్రభుత్వ ప్రైవేట్ రంగాలలో పని చేస్తున్నటువంటి ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు గుండాల వంశీకృష్ణ తో పాటు పలువురు శాసనసభ్యులు వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర మాల మహానాడు చైర్మన్ జి చెన్నయ్య ఉద్యోగ సంఘాల చైర్మన్ శ్రీ దామల సర్వయ్య తదితరులు హాజరవుతారని తెలిపారు.ఈ సభ జయప్రదానికి ప్రతి ఒక్కరూ కృషిచేసి ప్రతి ఉద్యోగి తరలి విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ 1న హైదరాబాద్ మహానగరంలో జరగనున్న మాలల సింహ గర్జన భారీ బహిరంగ సభకు ప్రతి గ్రామము నుండి ప్రతి మండలం నుండి పట్టణము నుండి అత్యధిక సంఖ్యలో తరలి ఇంటికొకరు చొప్పున సభకు తరలివచ్చి లక్షలాదిగా హైదరాబాదును దిబ్బంధం చేసి మాలల సత్తాను సాటాలని వారు పిలుపుని చ్చారు. గత 30 సంవత్సరాలుగా మాలలపై తప్పుడు ప్రచారాలు చేస్తూ మాలలను దోషులుగా చిత్రీకరిస్తున్న టువంటి వారికి గుణపాఠం చెప్పే విధంగా 30 లక్షల మంది మాలలను సమేతం చేసే ఉద్దేశంతో ఈ మహా గర్జనకు పది లక్షల మంది తగ్గకుండా తరలి రావాలని సత్తాను సాటాలని వారు విజ్ఞాపన చేశారు. అనంతరం మాలల యొక్క చరిత్ర త్యాగం భవిష్యత్తులో చేయాల్సిన పోరాటాల గురించి సభలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ముఖ్య సలహాదారులు లింగాల రవికుమార్ జిల్లా కో కన్వీనర్ దామల్ల సత్యనారాయణ ఉద్యోగ సంఘాల నాయకులు ముత్తమాల ప్రసాదు కొణిజర్ల మండల అధ్యక్షులు బైరం బాలరాజు సీనియర్ నాయకులు దుంపల ప్రకాశం దుంపల కిషోర్ తప్పేట రాజు బైరం సీతారాములు ముళ్ల గిరి ఆనందరావు మాజీ సర్పంచ్ తలారి పాపారావు పోతురాజు ప్రసాదు పోతురాజు సురేష్ కాల్వకట్ట వెంకటరత్నం నిఖిల్ పాల్గొన్నారు.

## ఆడపిల్లలను ఆదుకొని తమకు న్యాయం చేయాలంటూ కలెక్టర్‌కు వినతి పత్రానికి అందించిన


**-వరదలకు నష్టపోయిన కుటుంబం సభ్యులు.**



ఖమ్మం (సూర్య బ్యూరో): జూని బచ్చన్ కౌర్ వయసు (46) గత తొమ్మిది , పది సంవత్సరాల నుండి చిరు వ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటూ జీవితం కొనసాగిస్తుంది . ఈ సంవత్సరం బొక్కల గడ్డ సమీపంలో ఓ స్థలాన్ని అద్దెకి తీసుకుని 5 లక్షల 50 వేల రూపాయల విలువ గల మట్టి వినాయక విగ్రహాలను విక్రయిస్తున్న సమయంలో అనుకోకుండా వచ్చిన వరదలకు వినాయకుని మట్టి విగ్రహాల కొన్ని వరదలో కొట్టక పోయాయి . మరికొన్ని కరిగిపోయాయి . తీరని భారీ నష్టం కలిగింది . ఆ భారీ మొత్తం అమౌంట్ను వడ్డీ రూపంలో అప్పుకు తీసుకొచ్చి వ్యాపారంలో పెట్టడం జరిగిందని అన్నారు . కుటుంబాన్ని పోషిస్తున్న జూని బచ్చన్ కౌర్ మట్టి విగ్రహాలు నష్ట పోవటం వలన ఆలోచన పెరిగి పోయి హటతుగా బీపీ పెరిగి మరణించిందని , ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని , ఆమె చనిపోవడంతో వారి కుటుంబం రోడ్డున పడిందని కావున దయవుంచి అట్టి విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి తల్లి లేని ఆడపిల్లలకు న్యాయం జరిగేలా చూసి ప్రభుత్వం ఆదుకునే విధంగా చూడాలని కుటుంబ సభ్యులు జూని అశోక్ సింగ్ , జూని మీనా కౌర్ , జూని స్వప్న కౌర్ ,జూని సంజన కౌర్ , సత్నం సింగ్ , చౌడపు నరేష్ లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను కోరారు . దానికి కలెక్టర్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందేలా చూస్తామని అన్నారని బాధితులు పేర్కొన్నారు.

## ఎడ్ల బల ప్రదర్శన పోటీలలో గెలుపొందిన వారికి బోడేపూడి ట్రస్టు ద్వారా 10,000 రూపాయలను అందజేసిన బోడేపూడి రాజా

ఖమ్మం (సూర్య బ్యూరో): నేలకొండపల్లి మండలం, రాజేశ్వరపురం గ్రామము లో పాలేరు శాసన సభ్యులు తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు గౌ॥శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి సౌజన్యంతో... " రైతు సంబరాలు ఒంగోలు జాతి ఎద్దుల బల ప్రదర్శన లో నాలుగో స్థానంలో గెలుపొందిన వారికి 10,000 రూపాయలను ఖమ్మం జిల్లా యువ జన కాంగ్రెస్ నాయకులు బోడేపూడి రాజా బోడేపూడి ట్రస్టు ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు , జిల్లా నాయకులు మరియు మండల నాయకులు పాల్గొన్నారు .



# పలు గ్రామాల్లో కొనసాగుతున్న సమగ్ర సర్వే

**-సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీవో.ఎం.యర్రయ్య**



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వే మండలం లో వివిధ గ్రామాల్లో విజయవంతంగా సాగుతుంది .మంగళవారం మండలం లోని చెన్నారం, సుర్దేపల్లి,మోటాపురం గ్రామాలలో సర్వే ను ఎంపీడీఓ యం.యర్రయ్య పరిశీలించారు. ఎన్యుమరేటర్ల కు పలు సూచనలు,సలహాలు అందించారు.ప్రజలు స్వచ్ఛందంగా సర్వే కు సహకరిస్తున్నారని ఆయన తెలిపారు.సర్వే ను మండలంలో విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటి వరకు మండలంలో ఎలాంటి ఇబ్బందులు రాలేదని అన్నారు. చెన్నారంలో సర్వే. కార్యక్రమంలో ఎన్యుమరేటర్ రవికుమార్. ఎస్.కే. సైదులు.గ్రామ దీపిక గంజికుంట్ల వరలక్ష్మి, సీనియర్ జర్నలిస్టు గంజికుంట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు. మండలం లోని సర్వే ను వివిధ గ్రామాలలోతహసిల్దార్.జె.మానిక్ రావు,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆలస్యం మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి పనిచేసే వారికి కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు

**-అధిష్ఠానం అన్ని గమనిస్తూనే ఉంటుంది, -సమయాన్ని, సందర్భాన్ని బట్టి మాత్రమే అధిష్ఠానం స్పందిస్తుంది**

**-పార్టీ బలోపేతం కోసం పనిచేసే వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుంది, -6 గ్యారంటీలు సమర్థవంతంగా అమలుపరుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి**

**-రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కష్టపడతా , - మీడియాతో మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లమల్ల ప్రతాప్**



తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :- కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి ఎప్పుడు గుర్తింపు ఉంటుంద ని, కాంగ్రెస్ పార్టీ గురించి అధిష్ఠానం ఎప్పుడూ ఆలోచిస్తూనే ఉంటుందని, పార్టీ అభివృద్ధి కోసం పార్టీలో జరుగుతున్న పరిణామాల గురించి అధిష్ఠానం ఎప్పుడు గమనిస్తూనే ఉంటుందని, సమయాన్ని, సందర్భాన్ని బట్టి అధిష్ఠానం స్పందిస్తుందని, నూతనంగా ఎన్నికైన మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లమల ప్రతాప్ మీడియాతో మాట్లాడుతూ తెలిపారు, పార్టీ అభివృద్ధి కోసం పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్న ప్రతి ఒక్క కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని, తగిన పదవులు ఇచ్చి సత్కరిస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు, తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, అత్యంత వేగంగా 6 గ్యారంటీలను సమర్థవంతంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలుపరుస్తున్నారని తెలిపారు, అధికారంలోకి వచ్చి రాగానే రైతుల పక్షపాతి అయిన సీఎం రేవంత్ రెడ్డి ఉచిత విద్యుత్తును అమలుపరిచారని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించారని, 2 లక్షల రుణమాఫీ చేశారని ఈ సందర్భంగా తెలిపారు, అదేవిధంగా రానున్న అతి కొద్ది రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లు ఇస్తారని, ఉచిత గ్యాస్ సౌకర్యం ఇస్తున్నారని, ఇంకా అనేక రకాల పథకాలు అమలుకు కాంగ్రెస్ పార్టీ సన్నద్ధం అవుతున్నట్లు సత్యనారాయణ తెలిపారు, వచ్చే ఏడాది జనవరిలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కష్టపడి పని చేస్తానని, కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ముఖ్యంగా పౌరసరఫరాలు, గృహ నిర్మాణ శాఖ, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాపై పెట్టిన బాధ్యతను, చిత్తశుద్ధితో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా పని చేస్తానని ఎర్రగడ్డ గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నల్లమల్ల ప్రతాప్ హామీ ఇచ్చారు.